

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 20, జూలై 2024 | 16 పేజీలు






# తెలంగాణ ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులో ఎదురుకాల్పులు

## ఒక మావోయిస్టు మృతి

## జిల్లా ఎస్పీ డా.శబరిష్ ఐపిఎస్

*ములుగు క్రైం, ప్రభాతవార్త:* ఛత్తీస్‌ఘడ్–తెలంగాణ సరిహద్దు అటవీ ప్రాంతంలో పోలీస్ పార్టీలు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం

౨ పేజీలో



# ఆయనెక్కడ..?

౨ పేజీలో

## వరంగల్‌లో జోరుగా నకిలీ అగ్నిమాపక ఎన్ఓసిలు

## అధికారి అందుబాటులో లేక అందరిదీ అదే దారి

## నూటికి డెబ్బైశాతం నకిలీ అనుమతి పత్రాలే

## అగ్నిప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యులు..?

*వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త :* వరంగల్ జిల్లా మున్సిపాలిటీ పరిధిలో చాలా ప్రభుత్వ కార్యలు ఉంటాయి అందులో కీలకం అగ్నిమాపక శాఖ, ఏ వ్యాపారం ప్రారంభించాలన్న ఆశాఖ జారీచేసి పత్రం తప్పనిసరి. అట్టి శాఖలో నేడు గందరగోళ పరిస్థితి నెలకొంది. అందరికి ఆ శాఖతోనే పని ఉంటుంది. ఆ శాఖ ఎవరికి అంతు పట్టని సమస్యగా తయారైంది. జి డబ్ల్యు ఎంసి పరిధిలోని సీనియర్ అగ్ని మాపక శాఖ అధికారి అంత ఆయనే అయి అన్ని తానే మామ అనిపిస్తు న్నాడు. ఎక్కడ దొరకడు ఎవరికి చిక్కడు అన్ని తాను అయ్యి








# తీర ప్రాంతం... ముంపు భయం...

2 లో..

## లోతట్టు ప్రాంతాల్లో అధికారులను అప్రమత్తం చేస్తున్న కలెక్టర్

## ఏటూరు నాగారం ఐటిడిఏలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

## అక్కరకు రాని ఐటిడిఏ ఇంజనీరింగ్ అధికారుల అనుభవం..?

## వరద ఉధృతి ప్రాంతాల్లో ఎన్డిఆర్ఎఫ్ బృందాలు

*ములుగు జిల్లా ప్రభాతవార్త:* అతి భారీ వర్షాలు కురుస్తాయని, వాతావరణ శాఖ హెచ్చరికలతో జిల్లా అధికారి యంత్రాంగాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల్లో













# గణపురం బిసి బాలికల వసతి గృహానికి పర్యవేక్షణ కరువు

**-పనిచేయని సీసీ కెమెరాలు, వాటర్ ప్లాంట్**
**-వర్షానికి కురుస్తున్న బిల్డింగ్ బకెట్లు పెట్టిన విద్యార్థులు**
**-కూలిన వసతి గృహ ప్రహరీ గోడ**
**-పారిశుద్ధ లోపంతో పెరిగిన పిచ్చి మొక్కలు**
**-పట్టించుకోని అధికారులు...**

*గణపురం, జూలై 19, ప్రభాతవార్త*

గణపురం మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహానికి అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో అనేక సమస్యలతో నిండిపోయింది. విధులు నిర్వహిస్తున్న వార్డెన్ గణపురంతో పాటు రేగొండ, భూపాలపల్లి




ఇన్చార్జిగా బాధ్యతలు ఉండడంతో వారానికి ఒకటి రెండు రోజులు మాత్రమే రావడం జరుగుతుంది. ఒకపక్క బడిబాట పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని ర్యాలీలు చేస్తూ ప్రచారం చేస్తున్న ప్రభుత్వం వాటి నిర్వహణలో మాత్రం పూర్తిగా విఫలమవుతుంది. స్థానిక మోడల్ పాఠశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థినిలకు ప్రత్యేకంగా ఈ వసతి గృహంలో అవకాశం కల్పిస్తారు. పాఠశాల ప్రారంభంలో సుమారు 60 మంది బాలికలు ఉండగా ప్రస్తుతం కేవలం 25 మందికే పరిమి తమయ్యారు. వసతి





గృహానికి ఎలాంటి రక్షణ లేకపోవడంతో తమ పిల్లలను ఇంటికి తీసుకెళ్తున్నారు. ఈ విద్యా సంవత్సరంలో మోడల్ పాఠశాలలో అడ్మిషన్ పొందడంతో విద్యార్థినిల తల్లిదండ్రులు ఎంతో ఆనందంగా సమీపంలోనే వసతి గృహం ఉండడంతో అక్కడ చేర్పించి ధీమగా ఉన్నారు కానీ రోజులు గడుస్తున్నకొద్ది విద్యార్థినిల పరిస్థితి దయనీయంగా మారింది. అదేవిధంగా మారింది. అదేవిధంగా పాఠశాలలో మరుగుదొడ్లు తాగునీటి సరిగా లేకపోవడంతో విద్యార్థినిలు బయటకు చెప్పుకోలేక మానసికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వసతి గృహానికి ఉన్న ప్రహరీ గోడ కూడా పూర్తిగా కూలిపోవడంతో పాటు సీసీ కెమెరాలు కూడా పనిచేయడం లేదు వర్షం పడితే గదులు కురుస్తుండడంతో బకెట్లు పెట్టి కాలం వెళ్లదీస్తున్నారు. అధికారులు ఎవరూ వసతి గృహాన్ని పరిశీలించకపోవడం విద్యార్థుల ఇబ్బందులను తెలుసుకోకపోవడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వార్డెన్ అందుబాటులో లేకపోవడంతో వంట మనుషులే పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకొని విద్యార్థులకు తమకు తోచింది పెట్టి మమా అనిపిస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రస్తుతం వసతి గృహంలో ఉన్న 25 మంది విద్యార్థినిలు కూడా ఇంటి ముఖం పట్టే పరిస్థితి కనిపిస్తుంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఆగస్టు 15లోపు కాళోజీ కళాక్షేత్రం పనులు పూర్తి చేయాలి

**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

*హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:*



కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులను ఆగస్టు 15 కల్లా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను, నిర్మాణ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ, బాలసముద్రంలోని నిర్మాణంలో ఉన్న కాళోజీ కళాక్షేత్రం పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులు కొనసాగుతుండగా ఆయా పనులను గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, ఆగస్టు 15 నాటికి అన్ని పనులను వేగవంతం పూర్తి చేయాలన్నారు. నిబంధనల మేరకు నిర్మాణ పనులు ఉండే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కాళోజీ కళాక్షేత్రంలోని ఏయే నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉన్నాయో వాటిని త్వరగా పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్వినితానాజీవాకడే, కూడా పీవో అజిత్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తీర ప్రాంతం, ముంపు భయం

**మొదటి పేజీ తరువాయి**

తక్షణ సహాయం కొరకు ఏటూరునాగారంలో ఐటిడిఏలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో సెల్ నెం.6309842395, ల్యాండ్ లైన్ నెంబర్.08717.293246 ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూమ్‌లో 24గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ వర్షానికి జలమయమయ్యే ప్రాంతాలకు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం అందుబాటులో ఉంటారని కలెక్టర్ తెలిపారు.

**- అక్కరకు రాని ఐటిడిఏ ఇంజనీరింగ్ అధికారుల అనుభవం...?**

అక్కరకు రాని అనుభవంతో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనుల లక్ష్యం ఐటిడిఏ ఇంజనీరింగ్ అధికారులు త్వరితగతిన నెరవేర్చలేకపోయారని సమీప ప్రాంత గిరిజనులు అంటున్నారు. ఇంజనీరింగ్ విభాగంలో టెక్నాలజీ రోజురోజుకి కొత్త పుంతలు తొక్కుతున్న నేపంలో అతి చిన్న బ్రిడ్జి నిర్మాణంలో అధికారులు చిత్తశుద్ధి చూపు లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. టెక్నాలజీని వినియోగించుకోవడంలో ఈ అధికారులు విఫలమయ్యారని గిరిజనులు అంటున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని యుద్ధ ప్రాతిపదికన దొడ్ల మాల్యాల గ్రామాల మధ్యన ఐరన్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ఐటిడిఏ నిధులు మంజూరు చేసినా ఆ లక్ష్యం నేరవేరలేదు. ఐరన్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులు చేపట్టి నెల రోజులు గడుస్తున్నా ఒక కొలిక్కి రాకపోయేసరికి అధికారులకు ప్రత్యామ్నాయ మార్గాలను కలెక్టర్ సూచించినట్లు సమాచారం. లోతట్టు ప్రాంత ప్రజల రాకపోకలకు ఆరోగ్య అవసరాలకు అగ్నిమాపక శాఖ నుండి ఒక బోటు, పోలీస్‌శాఖకు సంబంధించిన రాపిడ్‌ఫోర్స్ టీంకు సంబంధించిన ఒక బోటును ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. దొడ్ల, కొండాయి ప్రాంతాల్లో సెల్‌ఫోన్ సిగ్నల్స్ తక్కువ ఉండటం వల్ల పోలీస్‌శాఖకు చెందిన వాకీటాకీలను, సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. పోలీస్, ఐటిడిఏ, రెవిన్యూ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**- నూతన పరిజ్ఞానంతో గోదావరి కరకట్ట నిర్మాణ పనులు -**

ఏటూరునాగారం మండలంలోని రామన్నగూడెం కరకట్ట మరమ్మత్తు పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అధికారులతో కలిసి పరిశీలించారు. గోదావరి పరిహార ప్రాంతాల్లోని గ్రామాలకు గోదావరి జలాలతో ఎలాంటి



ఇబ్బందులు కలగకుండా నూతన పరిజ్ఞానంతో కరకట్ట నిర్మాణం జరుగుతుందని, ఎగువ కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి ఉధృతి పెరుగుతుందని ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని



అన్నారు. మంత్రి సీతక్కతో కలిసి కొద్దిరోజుల క్రితం కరకట్ట నిర్మాణ పనులను పరిశీలించడం జరిగిందని, ఆ పనులు ప్రారంభించడానికి అధికారులు, కాంట్రాక్టర్ సిద్ధంగా ఉన్నారన్నారు. వరద ఉధృతి ఎక్కువ అయితే వెంటనే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రజలు సహకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

**135 పునరావాస కేంద్రాల సిద్ధం...**

జిల్లాలో 65మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదయిందని వచ్చే మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో మండల ప్రత్యేక అధికారులు తహసీల్దార్లు, ఎంపిడీవోలు, ఎంపీవోలు, పంచాయతి కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అన్నారు. గోదావరి



పరివాహక ప్రాంతంలోని ఐదు మండలాల్లో 80 ముంపు ప్రాంతాలను గుర్తించామని లోతట్టు ప్రాంతాల్లో సుమారుగా 1000 నుండి 2000 మందిని పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని తెలిపారు. వరద ముంపుకు గురవుతున్న వాజేడు, వెంకటాపురం, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం మండలాల్లో 135పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. దీనితో పాటు సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాల్లో లక్నవరం నుండి రెండు బోట్లను సమకూర్చుకున్నామని అదే విధంగా ఎన్డీఆర్ఎఫ్ టీంతో పాటు నాలుగు బోట్లు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు.

## మహిళా శక్తి పథకంపై
# అవగాహన కల్పించండి

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**
**బ్యాంకర్లు, మెప్మా అధికారులు, సిబ్బందితో సమావేశం**

*పోచమ్మ మైదాన్, జూలై 19, ప్రభాతవార్త*

స్వయం సహాయ మహిళా సభ్యులకు (ఎస్‌హెచ్‌జి) మహిళా శక్తి పథకంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే సూచించారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో శుక్రవారం బ్యాంకర్లు, మెప్మా అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు సూచనలు చేశారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని మహిళలు ఆర్థిక పురోభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో స్వయం సహాయ మహిళ బృంద సభ్యులు బృందాల వారీగా వ్యక్తిగతంగా వివిధ రకాల ఉపాధి యూనిట్లను ఏర్పరు చుని వ్యాపారవేత్తలుగా ఎదగడానికి ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తుంద న్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ క్యాటరింగ్, క్యాంటీన్‌లు, ఈవెంట్ మెనేజ్ మెంట్, కన్స్ట్రక్షన్ మెటీరియల్ తదితర 8 రంగాల్లో సభ్యులకు బ్యాంకుల ద్వారా కమ్యూనిటీ ఆర్గనైజర్ల సహకారంతో రుణాలు అంద జేస్తారని అన్నారు. బల్దియా వ్యాప్తంగా కనీసం 600 మంది సభ్యులకు వ్యక్తిగతంగా రుణాలు అందించాలని ఎస్‌హెచ్‌జి మహిళా సంఘా లకు ఈ పథకంపై అవగాహన కల్పించి వారిని ప్రోత్సహించి యూనిట్లు ఇప్పించే బాధ్యత మెప్మా అధికారులు, సిబ్బంది తీసుకో వాలన్నారు. ఇందుకు సంబంధించిన సమగ్ర ప్రణాళిక తయారు చేసి అమలు చేయాలని వారంలోగా లోన్ గ్రౌండ్ అయ్యేలా చూడాలని బ్యాంకర్లకు సూచించారు. తొలిదశలో భాగంగా బ్యాంకర్లు రూ.32 కోట్ల రుణం అందజేస్తారని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ కృష్ణారావు, సెక్రటరీ విజయలక్ష్మి, టిఆర్‌ఓ కోల రాజేష్ కుమార్ గౌడ్, ఎల్‌డిఎం రాజు, శ్రీనిధి, రీజనల్ మేనేజర్ అశోక్, టిఎంసి రమేష్, బ్యాంక్ మేనేజర్లు సిఓలు తదితరులు పాల్గొన్నారు.




# డీలర్లపై భారం పడకుండా యూరియా సరఫరా చేయాలి



*కేసముద్రం, జూలై 19, ప్రభాతవార్త*

ఎరువుల డీలర్లపై ఎలాంటి భారం వేయకుండా యూరియా సరఫరా చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని జిల్లా ఫర్టిలైజర్స్ అసోసియేషన్ కన్వీనర్ వోలం రమేష్, కోకన్వీనర్ వేంశెట్టి సోమయ్యలు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు శుక్రవారం మహబూబాబాద్‌లో ఎమ్మెల్యే మురళీనాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు. జిల్లాలో యూరియా సరఫరా కొరత వలన డీటర్లు పడుతున్న ఇబ్బందుల గురించి ఆయనకు వివరించినట్లు తెలిపారు. యూరియా కొన్నప్పుడు అదనపు భారంగా ట్రాన్స్‌పోర్టు చార్జీలు డీలర్లు భరించడం జరుగుతున్నదని దీనికి తోడు యూరియా కంపెనీల వారు యూరియాతో పాటు ఇతర ఉత్పత్తులను లింక్‌గా అంటగడుతున్నారని, దాని వల్ల డీలర్లు అదనంగా డబ్బు వెచ్చించాల్సి వస్తున్నదన్నారు. జిల్లాలోని సొసైటీలకు మాత్రం యూరియాతో ఎలాంటి లింక్‌లు పెట్టకుండా ఇస్తున్నారని, ట్రాన్స్‌పోర్టు చార్జీలను ప్రభుత్వమే భరిస్తున్నదని అన్నారు. డీలర్లను మాత్రం ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. వ్యవసాయశాఖ అధికారులతో మాట్లాడి డీలర్లపైన ఎలాంటి భారం వేయకుండా యూరియా సరఫరా దిశగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పాండురంగ, వీరభద్రం, చంద్రయ్య, వెంకన్న, వీరన్న, దినేష్, వినయ్, శ్రీను, జ్ఞానేశ్వర్, లచ్చున్న పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై సత్వరమే స్పందించాలి

**ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై సత్వరమే స్పందించాలి**
**-బాధితులకు అండగా నిలవాలి...**
**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**
**-కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఎస్సి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**




*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో అధికారులు సత్వరమే స్పందించాలని జిల్లా



కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో ఎస్సి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అట్రాసిటి కేసుల్లో ప్రభుత్వ యంత్రాంగం బాధితులకు అండగా నిలవాలని ఆయన సూచించారు. ఎస్సి, ఎస్టీలపై దాడులు, అవాంఛనీయ సంఘటనలు జరిగితే చట్ట ప్రకారం వెంటనే కేసులను నమోదు చేయాలని పేర్కొన్నారు. పోలీస్ అధికారులు కేసులు నమోదు చేసి బాధితులకు అండగా ఉండాలని, అలాంటి వారికి మనోధైర్యం కల్పించాలని అన్నారు. లైంగిక దాడులు, హత్యకు గురైన బాధిత కుటుంబాలకు సత్వరమే న్యాయం అందించడంతో పాటు వారికి పరిహారం అందించడంతో పాటు వారికి పరిహారం అందించడం, దాడులకు పాల్పడిన వ్యక్తులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ....ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులపై ఫిర్యాదులు అందిన వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. చార్జిషీట్ ఫైల్ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్సి, ఎస్టీలకు కేటాయించిన భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సీ అభివృద్ధి అధికారి సునీత, ఎస్సీ కార్పొరేషన్ ఈడి వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మంగిలాల్, డీఎస్పీలు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యులు అంబాల చంద్రమౌళి, రాసపల్లి భద్రయ్య, బోడ రాజు, గుగులోతు సంతోష్ నాయక్, భీముని సారయ్య, శ్రీమతి సూర్యదేవర వనిత, శ్రీమతి కనకాల రజిత, కె.శ్యాంప్రసాద్, అమృత వర్షిణి అక్షర స్వచ్ఛంద సేవా సొసైటి తదితరులు పాల్గొన్నారు.

# భూమి కోసంభుక్తి కోసం పీడిత ప్రజల విముక్తికోసం వీరమరణం వృదాకానివ్వం

*కొత్తగూడ జులై 19 ప్రభాతవార్త*

భూమి కోసం..భుక్తి కోసం..పీడిత ప్రజల విముక్తికోసం వీరమరణం పొందిన బండి అల్లోర ఆలియాస్ భరత్త,దేవన్న,జార్జి ఆశయాలని వృదాకానివ్వం అని అరుణోదయ రాష్ట్ర సంస్కృతిక సమైక్య సభ్యురాలు విమలక్క అన్నారు.శక్రవారం మండలంలోని ఎంచగూడెం గ్రామానికి చెందిన జనశక్తి దళనేత భరత్ స్మారక స్తూపం వద్ద చిత్రిపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు.అనంతరం భరత్ 24వ వర్ధంతి



సభను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అరుణోదయ విమలక్క, మంత్రి సీతక్క కుమారుడు సూర్యం,జనశక్తి రాష్ట్ర కమిటీ నాయకులు అమర్,పుష్పక్క,అరుణక్క ,దిండి విష్ణుమూర్తి,రవీందర్,విజయక



క,నాగన్న,ఎకె రాజన్న,న్యూడెమోక్రసి గౌని ఐలయ్య,స ర్యాం,శ్రీశైలం,బండి కుమార్,సుకరబోయిన మొగిలి లు దేవన్న ఉద్యమ చరితను గుర్తుచేసుకుంటూ మాట్లాడిన మాటలు దేవన్న కుమారులు కృష్ణ,శ్రీనులు మా తండ్రి సేవలు ఇంతగా ఉన్నాయని హచ్చర్యపోయారు.కృష్ణ మాట్లాడుతూ బాల్యంలో నాన్న ఎలా ఉంటాడో నాకు తెలియకుండా నన్ను పెచారు.పలుచోట్ల చదువుకొన ఉన్నత విద్యను పొందానని,తమ్ముడు శ్రీను కూడా ఉన్నత చదువులు చవి ఉద్యోగాలు చేస్తున్నామని అన్నారు.ఆస్తూపాస్తులు లేకున్న మా నాన్న గొప్ప మనసున్న ప్రజల మద్య నిలిచాడని అన్నారు.




# రైతు భరోసాలో మహాముత్తారం నాయకులు

*మహాముత్తారం, జూలై 19, ప్రభాతవార్త*



రైతు భరోసాకు మండల నాయకులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన రైతు భరోసా కార్యక్ర మానికి మహాముత్తారం మండల మాజీ పిఏసిఎస్ చైర్మన్ ముక్కెర రాజమల్లు గౌడ్, మాజీ మండల కాంగ్రెస్ అధ్య క్షులు లింగమల్ల దుర్గయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు లింగమల్ల రాజులు హాజరయ్యారు. కార్యక్రమంలో మం[త్రు]తుల ప్రసంఘాలను తిలకించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం ఖావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ భూములు గుర్తించండి

## బీజేపీ నాయకులు



*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*

భీమదేవరపల్లిలో ప్రభుత్వ భూములను గుర్తించాలని బీజేపీ నాయకులు ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం బీజేపీ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి ఎమ్మారోవకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మండల కేంద్రమైన భీమదేవరపల్లి గ్రామం అభివృద్ధికి అధికారులు సహకరించాలని, గతం ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ భూమిని గుర్తించక పోవడంతో మండల కేంద్రంలో నిర్మించాల్సిన రైతు వేదికను పక్క గ్రామానికి తరలించి గ్రామ అభివృద్ధిని తుంగలో తొక్కారని, వెంటనే ప్రబుత్వ భూములను గుర్తించి మండల ప్రజలకు ఉపయోగపడే కార్యాలయాలను ఏర్పాటు చేసి మండల కేంద్ర అభివృద్ధికి సహకరించాలని కోరారు. వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాదులు సంభవించే అవకాశం ఉంటుంది కాబట్టి చెత్తాచెదారం మురుగు నిలువ ఉండకుండా గ్రామ అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని, ప్రజల ఆరోగ్యానికి సహకరించాలని, మండల అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులైన బుర్ర శివసాగర్, శనిగరపు ఐలయ్య, బొల్లంపల్లి శ్యామ్, తాళ్లపల్లి సతీష్ తదితర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సెంటర్‌లో మొక్కలు నాటిన సీడీపీఓ సూపర్ వైజర్

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*



మండలంలోని వివిధ గ్రామాల లోని అంగన్వాడీ సెంటర్లలో అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రమములో భాగంగా శుక్రవారం ఆయా సెంటర్‌లలో సిడిపిఓ స్వరూప సూపర్ వైజర్ పద్మ సుజాత పాఠశాలల హెడ్మాస్టర్‌లు అధ్యాపకులతో పాటు అంగన్వాడీ టీచర్‌లు, ఆయాలు, పిల్ల తల్లులు, గర్భవతులు, బాలింతలు పాల్గొని మొక్కలను నాటి విజయవంతం చేసినట్లు వారన్నారు. మొదలగు వారు పాల్గొన్నారు.

# మేడిగడ్డ (లక్ష్మీ బ్యారేజ్) బ్యారేజ్‌కు జలకళ

మహాదేవపూర్(కాటారం), జూలై 19, (ప్రభాతవార్త)

గత కొద్ది రోజులులగా కురుస్తున్న భారీ వర్షాలతో భూపాలపల్లి జిల్లాలో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. మహాదేవపూర్ మండలంలోని పెద్దంపేట వాగు, ఎడపల్లి వాగు ప్రవాహాలు ఉధృతంగా ఉండటంతో రాకపోకలు స్తంభించాయి. కాటారం మండలంలోని ఒక వాగులో బొలెరో వాహనం కొట్టుకుపోగా డ్రైవర్ను స్థానికులు కాపాడారు. మేడిగడ్డకు వరద నీరు వచ్చి చేరుతుండడంతో 85 గేట్లు ఎత్తి కిందికి నీటిని వదులుతున్నారు. 1,93,550 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా మొత్తం నీటిని కిందికి విడుదల చేస్తున్నారు. కాళేశ్వరం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తు మొదటి ప్రమాద హెచ్చరికకు చేరువలో ఉంది. ప్రసుత



నీటిమట్టం 8మీటర్లుగా ఉండగా నీటిమట్టం 11 మీటర్లకు చేరితే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా 76.58 సెంటీమీటర్ల వర్షపాతం నమోదుముగా జిల్లాలో అత్యధికంగా కాటారం, మహాముత్తారం, మహాదేవపూర్ మండలాల్లో అధిక వర్షపాతం నమోదయింది. ఇప్పటికే జిల్లా కలెక్టర్ అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక జారీ చేశారు. స్థానికంగా మండల తహసీల్దార్లు, గ్రామ కార్యదర్శులు ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని పర్యవేక్షిస్తూ తగు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. చాలా చోట్ల ఈ భారీ వర్షాల వల్ల గోడలు, ఇండ్లు కూలి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాళేశ్వరం ప్రధాన ఘాటు వద్ద స్థానిక పోలీసులు సహాయక చర్యలు చేపడుతూ భక్తులు ఎక్కువ లోతుకు వెళ్లకుండా స్నానాలు చేయాలని భక్తులకు సూచించారు.



కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## అంగన్వాడీ కేంద్రాలతోనే పిల్లల భవిష్యత్

### -కాటారం తహసీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ బాబు

### -అల్లీపూర్‌లో అమ్మమాట

### - అంగన్వాడి బడి బాటలో పాల్గొన్న అధికారులు

కాటారం, జూలై 19, (ప్రభాతవార్త)



అంగన్వాడీ కేంద్రాలతోనే పిల్లలకు భవిష్యత్ ఉంటుందని కాటారం తహసీల్దార్ ఏ.నాగరాజు, ఎంపిడిఓ అద్దురి బాబు అన్నారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అధికారులు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. శుక్రవారం కాటారం మండలంలోని అల్లీపూర్ అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన అమ్మమాట-బడిబాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రెండున్నర సంవత్సరాల పిల్లలందరిని అంగన్‌వాడిలో చేర్పించాలని, అంగన్‌వాడి సెంటర్లో పిల్లలకి నాణ్యమైన ప్రిస్కూల్ విద్యను అందిస్తున్నారని అన్నారు. కావున ఎవరు పిల్లలని ప్రైవేటు స్కూల్‌కు పంపించకుండా 5సంవత్సరాలలోపు పిల్లలందరిని అంగన్‌వాడిలో చేర్పించాలని సూపర్‌వైజర్ వీణ మాట్లాడారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం, ఆశా, పంచాయతీ కార్యదర్శి ఆపర్ణ, అంగన్‌వాడీ టీచర్ ఎం. శ్రీలత, ఆయ మణిమాల, గర్భిణీలు, బాలింతలు, వికలు, యూత్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -కాటారం తహసీల్దార్ నాగరాజు

కాటారం, జూలై 19, (ప్రభాతవార్త)

కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాటారం తహసీల్దార్ నాగరాజు అన్నారు. శుక్రవారం కాటారం మండలంలోని బొర్రవాగు, అలుగు వాగుతో పాటు తదితర వాగులను పరిశీలించారు. వాగులపై నుండి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుందని అన్నారు. కావున ప్రజలు ఎవరు కూడా వాహనాలు దాటేందుకు ప్రయత్నం చేయవద్దని అన్నారు. లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వారి వెంట ఆర్ఐ వెంకన్న, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలకు కట్టుబడి ఉంటుంది

### -కాటారం మండల కాంగ్రెస్ పార్టీ కోశాధికారి నీలాల సమ్మయ్య

కాటారం, జూలై 19, (ప్రభాతవార్త)



కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 6 గ్యారెంటీల పథకాలకు కట్టుబడి ఉంటుందని కాటారం కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి నీలాల సమ్మయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా నీలాల సమ్మయ్య మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలకు సంబంధించిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోని రాగానే ఒక్కొక్కటి అమలుపరుస్తూ ప్రజల చెంతకు తీసుకువస్తుందని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పథకం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయల గ్యాస్ సబ్సిడి ఇవ్వడంతోపాటు రైతులకు రెండు లక్షల రుణమాఫీ ప్రకటించి అమలుపరిచిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ రైతాంగం రుణపడి ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబులతో పాటు కాంగ్రెస్ పార్టీ మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉప్పొంగుతున్న వాగులు దాటవద్దు

### -కాటారం ఎస్సై మ్యాక అభినవ్

### -వాగుల వద్ద హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

కాటారం, జూలై 19, (ప్రభాతవార్త)



కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వాగులు, వంకలు ఉప్పొంగి పోతున్నాయని కాటారం ఎస్సై మ్యాక అభినవ్ అన్నారు. కాటారం మండలంలోని అలుగు వాగు, బొర్ర వాగుల వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై అభినవ్ మాట్లాడుతూ..ఉప్పొంగుతున్న వాగుల వద్ద ప్రజలు దాటేందుకు సాహసం చేయరాదని అన్నారు. వాగులు దాటకుండా ఉంటూ సంయమనం పాటించాలని అన్నారు. రానున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## వాగులో బోల్తాపడ్డ బొలెరో వాహనం

కాటారం, జూలై 19, (ప్రభాతవార్త)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని దామెరకుంట-గుంర్రాత్‌పల్లి మధ్యలోని అలుగు వాగులో ఓ సరుకు రవాణా ట్రాలీ వాహనం కొట్టుకుని పోయింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...వంటపాత్రలు, సామాగ్రి విక్రయించే సరుకు రవాణా ట్రాలీ వాహనం అన్నారం నుంచి దామెరకుంట వైపు వెళ్తుంది. అలుగు వాగు ఉధృతిని గమనించకుండా డ్రైవర్ ముందుకు వెళ్లడంతో వాహనం వాగులో కొట్టుకునిపోయింది. దీంతో డ్రైవర్ వాహనంపైకి ఎక్కి ఆర్తనాదాలు చేశారు. గమనించిన గ్రామస్తులు అతనిని రక్షించారు. అయితే గురువారం సాయంత్రం నుంచే అలుగు వాగు ఉధృతంగా ప్రవహించడంతో వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి. అధికారులు అప్రమత్తమై రక్షణ చర్యలు చేపట్టకపోవడంతోనే ప్రమాదం జరిగిందని గ్రామస్థులు తెలిపారు.

## ముఖ్యమంత్రి, మంత్రులకు కృతజ్ఞతలు

### -రుణమాఫీతో 266 మంది రైతులకు లబ్ది

### -పిఎసిఎస్ చైర్మన్ సోమ శాంతకుమార్ వెల్లడి

మహాముత్తారం, జూలై 19, (ప్రభాతవార్త)



కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ ప్రక్రియలో మహాముత్తారం పిఎసిఎస్ నుండి 266 మంది రైతులకు రుణమాఫీ జరిగిందని మహాముత్తారం పిఎసిఎస్ చైర్మన్ సోమ శాంత కుమార్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రూ.1,29,00000 రైతు రుణ మాఫీ చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ ఐటి పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబులతో పాటు అందరికి కృతజ్ఞతలు తెలపారు.

## ఎల్ఓసీ అందజేత

### రూ.2,50,000 ఎల్ఓసి మంజూరు

### చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

కాటారం, జూలై 19, (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజక వర్గంలోని కాటారం మండలం దేవరాంపల్లి గ్రామానికి చెందిన చీమల సాయి రాజ్‌కి రూ. 2,50,000 వేల ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. దేవరాంపల్లి గ్రామానికి చెందిన చీమల సాయి రాజ్‌కి వెన్నుముక సమస్యకి సంబంధించిన (2,50,000ఎల్ఓసి) నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2లక్షల50వేల ఎల్ఓసీ మంజూరు చేయించి మంత్రి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు శుక్రవారం వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## యువత మత్తు భారిన పడొద్దు

### -కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి

మహాదేవపూర్(కాటారం), జూలై 19, (ప్రభాతవార్త)

మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, మహాదేవపూర్ ఎస్సై కే. పవన్ కుమార్ ఆధ్వర్యంలో "యాంటీ డ్రగ్స్" కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ...విద్యార్థులందరూ మత్తుపదార్థాలైన గంజాయి, డ్రగ్స్, ఆల్కహాల్, సిగరేట్లు వంటి వాటికి దూరంగా ఉండాలని ఎవరైనా గంజాయి సేవించమని మిమ్మల్ని ప్రోత్సహిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, ప్రతి ఒక్క విద్యార్థి "యాంటీ డ్రగ్స్ సోల్జర్"గా పని చేయాలని, విద్యార్థులందరూ మంచిగా చదువుకొని, బాగా కష్టపడి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజ్ అధ్యాపకులు, మహాదేవపూర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# జేఎన్ఎస్ స్టేడియాన్ని సందర్శించిన అడీషనల్ కలెక్టర్

ప్రభాతవార్త- సుబేదారి:
హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియాన్ని శుక్రమారం అడీషనల్ కలెక్టర్ రాధిక గుప్తా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె స్టేడియంలోని వసతులను డీవైఎస్వో గుగులోతు అశోక్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిమ్నాస్టిక్ ఇండోర్ స్టేడియంను పరిశీలించారు. అక్కడ శిక్షణ పొందుతున్న క్రీడాకారులతో ముచ్చటించారు. అలాగే రీజినల్ స్పోర్ట్స్ స్కూల్ హాస్టల్ గదులను పరిశీలించి అక్కడ మౌళిక వసతుల గురించి హాస్టల్ విద్యార్థులతో మాట్లాడారు. అలాగే నూతనంగా నిర్మిస్తున్న రెజ్లింగ్ ఇండోర్ స్టేడియం, కబడ్డీ ఇండోర్ స్టేడియం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశాలమైన



అవుట్ డోర్ స్టేడియాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు గార్డెనింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే రీజనల్ స్పోర్ట్స్ హాస్టల్‌లో ఉండే బాల బాలికల కోసం నూతన వసతి గృహం ఏర్పాటుకు ప్రపోజనల్ పంపించాలన్నారు.

అఖిలానందన్‌కు సన్మానం....:

బెంగుళూరులో ఇటీవల జరిగిన ఫార్య జూనియర్ నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచ 400 మీటర్లు, 1500 మీటర్ల పరుగు పందంలో స్వర్ణ పతకాం సాధించిన జేఎన్ఎస్ క్రీడాకారులు అఖిలానందన్‌ను అడిషనల్ కలెక్టర్ రాధికగుప్తా, డీవైఎస్వో గుగులోతు అశోక్‌కుమార్, అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి గనంగా సన్మానించారు. అలాగే ఆయన శిక్షణ ఇచ్చిన హనుమకొండ డీఎస్ఏ కోచ్ శ్రీమాన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఏ కోచ్‌లు సిబ్బంది పాల్గొన్నారు.

## అరుణాచలగిరికి ప్రత్యేక బస్సును ప్రారంభించిన ఆర్టీసి రీజినల్ మేనేజర్

ప్రభాతవార్త-బాలసముద్రం:
శుక్రవారం మధ్యాహ్నం గురుపౌర్ణమి సందర్భంగా వరంగల్ 1 డిపో అరుణాచలగిరి ప్రదక్షిణ చేయు భక్తుల కొరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సును హనుమకొండ బస్టాండులో వరంగల్ రీజినల్ మేనేజర్ విజయభాను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు భక్తులతో మాట్లాడుతూ వారి యొక్క దర్శనం, గిరిప్రదక్షిణ శుభప్రదంగా జరగాలని క్షేమంగా సౌకర్యంగా వెళ్లి రావాలని కోరారు. అలాగే ప్రజలందరు ఆర్టీసి బస్సులోనే ప్రయాణించి ఆర్టీసిని ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్టీసి బస్సులో ప్రయాణించే ప్రయాణికు లందరికీ శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్ 1 డిపో అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్) సంతోష్‌కుమార్, అసిస్టెంట్ మేనేజర్(మెకానికల్) టి.శ్రీనివాసులు డ్రైవర్లు, కండక్టర్లు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.



## స్థానిక సంస్థ ఎన్నికల విధి విధానాలపై దిశానిర్దేశం

రాయపర్తి, జూలై 19 ప్రభాతవార్త :
స్థానిక సంస్థల ఎన్నికలలో అవలంభించాల్సిన విధివిధానాలు, వ్యూహాలు, పార్టీ శ్రేణులకు కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాన్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం రాయపర్తి మండలకేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో నిర్వహించిన రాయపర్తి పట్టణ ప్రధాన సమస్యల పరిష్కారం, అభివృద్ధిపై ముఖ్యనాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలోని ప్రధాన సమస్యలు తెలుసుకొని తగు పరిష్కారాలు చూపుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో అవలంభించాల్సిన విధివిధానాలు, వ్యూహాలు, పార్టీ శ్రేణులకు ఝాన్సీ రాజేందర్‌రెడ్డి దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఏవిధమైన సమస్యలు ఉన్నా తమదృష్టికి తీసుకరావాలని విజ్ఞప్తిచేవారు. పార్టీలో కష్టపడే వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్థానికప్రజలు నాయకుల నుంచి విజ్ఞప్తులను స్వీకరించి తగుపరిష్కారాలు చూపారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోతు హమ్యానాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్, పాక్స్ డైరెక్టర్ కుంట రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సోడెపు శ్రీనివాస్, మచ్చ నిలయ మాచర్ల ప్రభాకర్, మల్యాల నరసింహమూర్తి, సాయిలు, పి.రవి, ప్రవీణ్, కళ్యాణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమిది నెలలైన కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యం

-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్

ప్రభాతవార్త-బాలసముద్రం:
మార్పు తెస్తామని.. మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎనిమిది నెలలైనా చేసింది మాత్రమ శూన్యమని మాజీ శాసన సభ్యులు బిఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. శుక్రవారం బాలసముద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్పు కాదు బందేల పర్వం కొనసాగుతోంది.. రైతుబందు బంద్దైంది.. రైతు బీమా బంద్దైంది... దళిత, బీసీ, మైనార్టీ బంధులు మంద్దైనాయి... 24గంటల కరెంటు, కేసిఆర్ కిట్, సాగు నీరు బంద్దైంది. చేతల ప్రభుత్వం అనుకుంటే కాంగ్రెస్ కోతల పర్వం కొనసాగుతుందన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెండు లబ్ధిదారుల్లో కోతలు, 500 గ్యాస్ సబ్సిడీ లబ్ధిదారులలో కోతలు, నేడు రుణమాఫీ అమలులో రైతు లబ్ధిదారుల్లో కోతలు రాబోవు రోజులు రైతుబందు లబ్ధిదారుల్లోనూ కోతలు విధించేలా ఉన్నాయన్నారు. గతలంలో వ్యవసాయ దండుగా కాగా... కేసిఆర్ హయాంలో పండుగైంది. 11 విడుతల్లో రైతుబందు ద్వారా 72 వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో వేయడం జరిగింది. 32వేల



కోట్ల రైతు హయాంలో రూ.లక్ష వరకు రుణమాఫీ చేశామని అన్నారు. అందుకు గాను 6,098 కోట్ల రూపాయలు కేటాయించామని అన్నారు. కానీ గతంలో కేసిఆర్ ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ కోసం 17వేల కోట్లను ఖర్చు చేసింది. మరి 6వేల కోట్లతోనే లక్ష రూపాయల వరకు రైతు రుణాన్ని మాఫీ చేశామని అంటున్నారు. అది ఎలా సాధ్యమన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అసలు లక్ష రూపాయల రుణమాఫీ ఎంతమందికి ఇచ్చారు. అసలు లక్ష రూపాయల రుణాలు ఎంత మంది తీసుకున్నారు. రుణమాఫీలో ఏ నిబంధనలు అమలు చేశారు ఎంత మందికి రుణమాఫీ వర్తించలేదో వారి వివరాలు సైతం తెలపాల్సిన బాధ్యత ఉందన్నారు. 30వేల ఉద్యోగాలు కల్పించామన్న చందంగానే ఈ రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుంది. రైతులను ఏమార్చే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తుందన్నారు. కాంగ్రెస్ వరంగల్ డిక్లరేషన్‌లో ప్రకటించిన వాటిలో రైతు రుణమాఫీ ఒకటి మాత్రమే అమలు చేశారు. మరి రైతు భరోసా కింద ఎకరానికి రూ.15వేలు, కూలీలకు 12వేలు, పసుపు బోర్డు ఏర్పాటు, రైతు కూలీలకు బీమా, వ్యవసాయానికి ఉపాధిహామి, ధరణి రద్దు, రైతు కమీషన్ ఏర్పాటు పోడు పట్టాలు వీటి సంగతి ఏంటన్నారు. రాష్ట్రంలో 40లక్షలకు పైగా రైతులు రుణాలు తీసుకుంటే కేవలం 11 లక్షల మందికే రుణమాఫీ చేస్తున్నారు. ఇప్పటి వరకు రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాల్లో జమకాలేదు. రునమాఫీ నిధులు రైతుబందు నిధులే. మరి కౌలురైతులు రుణాలు తీసుకున్నారు. వాటి పరిస్థితి ఏమిటన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, కార్పొరేటర్లు బొంగు అశోక్‌యాదవ్, చెన్నం మదు, సంకు నర్సింగ్, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, డివిజన్ అధ్యక్షులు సదాంత్, రామ్మూర్తి, కోటేశ్వర్‌రావు, నాయకులు ఇమ్మడి రాజు, విజయ్‌ప్రకాష్‌రడ్డి, బుద్దె వెంకన్న, మాలకుమ్మరి పరుషరాములు, విద్యార్థి నాయకులు గొల్లపల్లి వీరస్వామి, గంద్రకోట రాకేష్‌యాదవ్, రాజ్‌గోపాల్, ప్రణయ్, స్నేహిత్ తదితరులు పాల్గొన్నారు.




## రాయల చంద్రశేఖర్ మరణం విప్లవోద్యమానికి తీరని లోటు

-నివాళ్లర్పించిన సిపిఐఎంఎల్‌మాస్‌లైన్ (ప్రజాపంథా) వరంగల్ డివిజన్ కమిటీ

ప్రభాతవార్త- బాలసముద్రం:



సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర సెక్రటరియేట్ సభ్యులు, కిసాన్ సంయుక్త మోర్చా(ఎస్‌కేఎం) తెలంగాణ ఇంచార్జి రాయల చంద్రశేఖర్ రైలు ప్రమాదానికి గురై మరణించడం విప్లవ ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి అన్నారు. శుక్రమారం కామ్రేడ్ రాయల చంద్రశేఖర్‌ను స్మరించుకుంటూ సిపిఐఎంఎల్ మాస్‌లైన్(ప్రజాపంథా) వరంగల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖిలా వరంగల్‌లోని చమన్ కోటలో వారి చిత్రపటానికి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ మాస్‌లైన్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి మల్లాడుతూ రాయల చంద్రశేఖర్ ప్రజాపోరాటాల్లో, రైతాంగ పోరాటాల్లో 50 సంవత్సరాలు అలుపెరుగని పోరాటం కృషి చేశాడని, మొన్న రాత్రి ఊహించని విధంగా రైలు ప్రమాదంలో చంద్రశేఖర్ మరణించడం ప్రజా పోరాటలకు తీరని లోటని, చంద్రశేఖర్ ప్రజాపోరాటాలకు పెద్దపీట వేసి, పోటాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పాలకులను ప్రభుత్వానికి ప్రశ్నించి మచ్చలేని విప్లవ నాయకుడుగా ఎదిగిన కామ్రేడ్ రావల చంద్రశేఖర్ ఈ రోజు మన మధ్య లేకపోవడం చాలా బాదకర పరిణామమని తెలిపారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమరుడు రాయల రవన్న చూపిన మార్గంలోనే నమ్మిన సిద్ధాంతం కోసం తుదికంత నిబద్ధతతో ఉన్నటువంటి ఆదర్శ కమ్యూనిస్టు రావల చంద్రశేఖర్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ నాయకులు మైదం పాణి, సాబిరికాని మోహన్, బైరబోయిన ఐలన్న, ఇనుముల కృష్ణ, కిషోర్, రాజేందర్, బాబు, జనార్ధన్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ నాయకుల అక్రమ అరెస్టులు

-సమాచార లోపమా..? ఇంటలిజెన్స్ వైఫల్యమా...??

హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:
గ్రూప్ 2, 3 ఆస్పరెంట్స్ గ్రూప్-టు వాయిదా వేయాలని డిమాండ్‌తో హైదరాబాద్‌లో సత్యాగ్రహ దీక్ష చేస్తున్న సందర్భంగా ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆ కార్యక్రమంలో లేనప్పటికీ తెల్లవారుజామున హనుమకొండ గోపాల్పూర్ నా నివాసంలో అరెస్టు చేసి కేయూ పోలీస్‌స్టేషన్‌కు తరళించడం జరిగింది. ఇటీవల కాలంలో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఎవరు పిలుపునిచ్చిన తమకు సంబంధం లేని కార్యక్రమాలలో కూడా మను అరెస్టు చేయడం తమ రోజువారి కార్యకలాపాలకు వ్యక్తిగత స్వేచ్ఛకు పోలీసులు భంగం కలిగించినట్లే భవిష్యత్తులో ఇలాంటి ప్రియువెంట్ అరెస్ట్‌లో ప్రభుత్వ పునరాలోచన చేయాలి లేకుంటే తమ కార్యచరణ దానికి అనుగుణంగా ఉంటుందని తెలియజేశారు.

## రైతును రాజు చేయడమే సీఎం లక్ష్యం

ప్రభాతవార్త- బాలసముద్రం:
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతును రాజును చేసే కార్యక్రమంలో భాగంగా రుణమాఫీ చేసి రైతుకు ఆర్థిక సంకెళ్ల తెంచేసిన మా తెలంగాణ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు అంటూ టీఎంయు వరంగల్ రీజినల్ అధ్యక్షులు చొల్లేటి కిరణ్ ఒక ప్రకటనలో ముఖ్మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా మీ సంకల్పానికి మీరు చేసే ప్రతి పనిని మెజారిటీ ప్రజలకు నిత్యం ఎదురు ఎదురుగా కలిసి ప్రయాణి చేసే టీటీఎస్‌ఆర్టీసి డ్రైవర్స్ కండక్టర్ ద్వారా ప్రయాణికులకు చేర్చగలరు కావున మీ సంకల్పానికి మా కష్టం తోడైతే ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని ఆర్టీసి కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేస్తాము అని మీరు ఇచ్చిన హామిని ఆగస్టు 15 వరకు చేసిన యడల కార్మికుల కుటుంబాలు జీవితాంతం మీకే రుణపడి ఉంటారు. చేస్తారని ఆశిస్తూ మరొకసారి రైతు రుణమాఫీ చేసినందుకు తెలంగాణ ఆర్టీసి మజ్దూర్ యూనియన్ వరంగల్ రీజియన్ తరుపున శుభాకాంక్షలు తెలిపారు.


# లింగాపూర్ పెట్రోల్ బంక్‌కు వెంకటాపూర్ ఎన్ఓసి రద్దు ?

లింగాపూర్ పెట్రోల్ బంక్‌కు ఒకే తెలిపిన ప్రజలు

లింగాపూర్ లో గ్రామ సభ తీర్మాణంలో ఆమోదం

అధికారులకు రిపోర్టు పంపిన పంచాయతీ కార్యదర్శి




GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE DISTRICT PANCHAYAT OFFICER, MULUGU.

**ములుగు, జూలై 19, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని రెండు గ్రామపంచాయతీల నడుమ పెట్రోల్ బంక్ ఏర్పాటు విషయంలో ఏర్పడ్డ వివాదానికి ఎట్టకేలకు తెరపడింది. ఈ నెల 18న లింగాపూర్ గ్రామ పంచాయతీలో అధికారుల సమక్షంలో గ్రామస్థులు గ్రామ సభ ఏర్పాటు చేయగా, పెట్రోల్ బంక్ ఏర్పాటుకు ఎలాంటి అభ్యంతరం లేదని గ్రామస్థులు పెర్కొన్నారు. అయితే గతంలో ఐఓసి అధికారుల నుండి వచ్చి సమాచారం మేరకు ములుగు జిల్లా పంచాయతీ అధికారి ఆదేశంతో వెంకటాపూర్ గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించి ఎన్ఓసి పంపించారు. ఎన్ఓసి పట్టుకొని సదరు పెట్రోల్ బంక్ వ్యాపారి లింగాపూర్ పంచాయతీ కార్యాదర్శి వద్దకెళ్లి బంక్ పెట్టుకొనుటకు నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరగా అందుకు అధికారులతో పాటు కొంత మంది గ్రామస్థులు మా గ్రామ పంచాయతీ పరిధిలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసుకుంటూ వెంకటాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఎన్ఓసి ఎలా తీసుకున్నారని నిలదీశారు. ఈ విషయం పై వార్త దిన పత్రికలో పలు కథనాలు రావడంతో జిల్లా స్థాయి అధికారులు స్పందించి వెంటనే సివిల్ సప్లై అధికారులను విచారణ నిమిత్తం ఆదేశించగా సదరు అధికారి విచారణ రిపోర్టును అధికారులకు అందజేశారు. ఈ నేపథ్యంలో జిల్లా స్థాయి ఉన్నతాధికారులు వెంకటాపూర్ గ్రామ పంచాయతీ ఎన్ఓసిని రద్దు చేసి, ఈ నెల 15న జిల్లా పంచాయతీ అధికారి నుండి లింగాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శికి, స్పెషలాఫీసర్‌కు గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయం సేకరించి తీర్మాణం పంపాల్సిందిగా ఉత్తర్వులు జారీ చేశారు. దీనితో అధికారులు లింగాపూర్ గ్రామంలో ఈ నెల 18న గ్రామ సభ నిర్వహించగా పెట్రోల్ బంక్ ఏర్పాటుకు గ్రామస్థులకు ఎలాంటి అభ్యంతరం లేదని తీర్మాణించారు. ఈ మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి కందికొండ రమేష్ అధ్వర్యంలో స్పెషలాఫీసర్ రాజు పర్యవేక్షణలో గురువారం గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేశారు. లింగాపూర్‌లో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు ఎలాంటి అభ్యంతరాలు లేవని గ్రామస్థులు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలిసింది. గ్రామ సభ తీర్మాణాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి, స్పెషలాఫీసర్ ఎంపీఓ ద్వారా ఉన్నతాధికారులకు పంపించారు. నిరుపేదలు అధిక శాతం ఉన్న చిన్న కుగ్రామమైన లింగాపూర్‌లో అంతా నిరుపేద ప్రజలే ఉన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో పెట్రోల్ బంక్ ఏర్పాటు జరిగితే ప్రతి నెల గ్రామపంచాయతీ కి ఆదాయం వస్తుందని, కొంత మందికి ఉద్యోగ అవకాశం వస్తుందని గ్రామస్థులు పెట్రోల్ బంక్ ఏర్పాటుకు సరేనన్నారు.

# సమస్యలు లేని విద్యుత్ వినియోగం అందరికీ మంచింది





వినియోగదారుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం

వర్షాకాలంలో ప్రధాన రోడ్ల వెంబడి విద్యుత్‌కు ఆతరాయం ఉండొద్దు

ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిస్కరించాలి

విద్యుత్ అధికారుల తప్పిదంపై చైర్ పర్సన్ ఆగ్రహం

రాష్ట్ర విద్యుత్ వినియోగం కంజ్యూమర్ ఫోరం చైర్ పర్సన్

**మేడారం జూలై 19, ప్రభాతవార్త:** ఏజెన్సీ ప్రాంతంలోని విద్యుత్ వినియోగ దారులకు సమస్యలు లేని విద్యుత్‌ను అందించడం అందరికీ మంచిందని రాష్ట్ర విద్యుత్ కంజ్యూమర్ ఫోరం చైర్ పర్సన్ ఎన్.వి. వేణుగోపాలచారి అన్నారు. ములుగుజిల్లాలోని తాడ్వాయి మండల కేంద్రంలో తాడ్వాయి మండల కేంద్రంలో ములుగు జిల్లా ఉన్నతాధికారి డిఈ పులుసం నాగేశ్వరరావు ఆ ధ్యక్షతన శుక్రవారం ఈ సమావేశం జరిగింది. విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకుగాను ఏడాది కాలానికి ఒక సారి ఈ విద్యుత్ వినియోగ దారుల ఫోరం సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఈ అవగాహన సదస్సులో మండలం పరిధిలోని గ్రామాల వారిగా అన్ని కేటగిరులకు చెందిన విద్యుత్ వినియోగదారులు విద్యుత్ వినియో గంలో ఏర్పడుతున్న అంతరాయ సమస్యలను ఈ సదస్సులో తెలపవచ్చన్నారు. సమస్యలు లేకండా విద్యుత్ వినియోగాన్ని అందించడమే లక్ష్యంగా గ్రామస్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయిలలో పని చేస్తున్న అధికారులు ప్రజలు తెచ్చిన సమస్యలను పరిష్కరించాలన్నారు. అదే విధంగా ప్రస్తుత వర్షాకాలంలో రోడ్ల వె ంబడి చెట్లు పెరిగినందున విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడి తరచూ కరెంటు పోవడం జరుగుతుంది. ఈ క్రమంలో రాత్రి కరెంటు పోవడం వల్ల గ్రామాల్లోని చిన్న పిల్లలు, వృద్దులు చీకట్లో ఉ ండాల్సి వస్తుంది. ఈ సమస్య లేకుండా ఉండేందుకు పస్ర నుండి తాడ్వాయి, తాడ్వాయి నుండి కాటాపురం విద్యుత్ సరఫరా సక్రమంగా జరిగేందుకు విద్యుత్ వైర్లకు అడ్డు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు అటవీశాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించుకోవలన్నారు. అదే విధంగా కమలాపూర్ నుండి కొమటిపల్లి, అక్కడి నుండి కాటాపురంకు విద్యుత్ సరఫరా రెండవ విభాగం సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చా రన్నారు. ఈ విషయాన్ని కూడా సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడు తామన్నారు. వారి పట్టించుకోని యెడల జిల్లా మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు.

అదే విధంగా కొండపర్తి, నర్సింగాపురం గ్రామాల ప్రజలు విద్యుత్ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. ప్రెస్ క్లబ్ భవనానికి విద్యుత్ సరఫరా కావాలని విలేకరుల బృధం ఈ సమావేశంలో దరఖాస్తు చేయడం జరిగింది. ఈ సమస్య తమ పరిధిలో లేదని, జిల్లా మంత్రి అయిన సీతక్క దృష్టికి తీసుకొస్తే పరిష్కార మార్గాలు దొరుకుతాయన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు వేణు గోపాల్, లైన్ మెన్‌లు పూసిన సతీష్, ఎస్. యల్లయ్య, సబ్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్, లైన్ ఫిటర్ హరీశ్, హెల్పర్ దేవర కొండ రాజు పాల్గొన్నారు.

## పాలంపేటలో రైతు రుణమాఫీ సంబరాలు

**వెంకటాపూర్, జూలై 19, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో రైతు వేదిక వద్ద రైతు రుణమాఫీ లబ్దిదారులందరూ గురువారం సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రేస్ కుటుంబ సభ్యులు వరంగల్ డిక్లరేషన్ రాహుల్ గాంధీ మాట రైతులకు రెండు లక్షల రుణాలు ఏకకాలంలో మాఫీ చేస్తామని చెప్పి, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాఫీ చేస్తుందని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం సిఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ చేసినందుకు రైతు వేదిక వద్ద రైతులంతా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) చిత్రపటాలకు పాలాభిషేకం చేయడంతో పాటు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సంబరాల్లో ములుగు జిల్లా బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, ములుగు జిల్లా కాంగ్రేస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఐలయ్య, వెంకటాపూర్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్, ములుగు జిల్లా యూత్ అధికార ప్రతినిధి మారం సుమన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త



## షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

రుణమాఫీ కాదు, రైతు భరోసా మాఫీ

రైతులకిస్తున్న రుణమాఫీ రూ.6098 లు

బిఆర్ఎస్ నాయకులు భూక్య జంపన్న నాయక్



**ములుగు, జూలై 19, ప్రభాతవార్త :** షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్ అన్నారు. ఇది రైతుల రుణమాఫీ కాదని, రైతు భరోసా మాఫీ అని రైతు భరోసాను ఆపేసి అదే డబ్బులను రైతు రుణమాఫీ గా చెల్లిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ముందు రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేస్తామని ప్రకటించి ఎన్నికల తరువాత షరతులు పెట్టి విడతల వారీగా రుణ మాఫీ చేస్తుండటం సరికాదని ఆయన తెలిపారు. రైతు బంధు ఎకరాకు రూ. 5 వేలు ఇస్తే ఒక విడతకు రూ. 7500 లు కోట్లుకు అవసరమన అన్నారు. కాంగ్రేస్ పార్టీ రేవంత్ రెడ్డి చెప్పిన రైతు భరోసా కింద ఎకరాకు రూ. 7500 ఇవ్వాలంటే మొత్తం రూ. 11,250 కోట్లు అవసరమని, ఇప్పుడు రైతులకిస్తున్న రుణమాఫీ డబ్బులు రూ 6098 కోట్లు మాత్రమేనని తెలిపారు. వానాకాలం రైతు భరోసా కింద రైతులకు ఇవ్వాల్సి న డబ్బులను రుణమాఫీ డబ్బులుగా ఇచ్చి రైతులకు పంగనామం పెడుతున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన ములుగు బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్, జిల్లా నాయకులు తిరుపతి, రాజు, సురేష్, రాము, వెంకట్, మహేష్, సంపత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కనిపించినా నిర్లక్ష్యమెందుకు ?

వెంటనే బోర్డును ఏర్పాటు చేయాలి





**వెంకటాపూర్, జూలై 19, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని మండల సమాఖ్య భవనంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా రని ప్రజలు ఆరోపిస్తున్నారు. వెన్నెల మండల సమాఖ్య పేరుతో మండలంలోని మహిళా సంఘాలకు సంబంధిత అధికారులు సేవలందిస్తున్నారు. సుమారు 750 మహిళా సంఘాలు ఉన్న వెన్నెల మండల సమాఖ్య గతంలో కిరాయి ఇంట్లో నిర్వహణ జరిగేది. గతంలో సర్పంచ్‌గా రహీమొద్దీన్ సమయంలో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ నుండి సుమారు రూ. 10 లక్షల నిధులు మంజూరు కాగా భవన నిర్మాణం చేపట్టారు. నిర్మాణం పూర్తి అయిన తరువాత కూడా కొద్ది నెలలు వెంకటాపూర్ గ్రామంలోనే కిరాయి భవనంలోనే నిర్వహణ జరిగింది. ఆ తరువాత మండల సమాఖ్య కార్యాలయం నూతనంగా నిర్మించిన భవనంలోకి మార్చారు. నూతన భవనానికి నేమ్ బోర్డు ఏర్పాటు చేసి అట్టహాసంగా ప్రారంభోత్సవ కార్యక్రమం జరిపించారు. అయితే ప్రధాన రోడ్డు వద్ద ఏర్పాటు చేసేందుకు సుమారు రూ. 5 వేలతో ఏర్పాటు చేసిన సూచిక బోర్డును మాత్రం ఏర్పాటు చేయలేదు. ఏళ్ల గడుస్తున్నా అయి ఎండకు ఎందుకూ వానకు తడుస్తూ ఉండటంతో నిరుపయోగంగా మారింది. నిత్యం కార్యాలయానికి వచ్చే అధికారులకు, సిబ్బందికి కనిపించిన దానిపై దృష్టి పెట్టకపోవడంతో పలువురు విమర్శిస్తున్నారు. వేల రూపాయలతో ఏర్పాటు చేసిన వెన్నెల మండల సమాఖ్య నేమ్ బోర్డును సంబంధిత అధికారులు వెంటనే ఏర్పాటు చేయాలని మహిళలు కోరుతున్నారు.

## ఫోటోఅండ్‌వీడియో నూతన మండల కమిటీ ఎన్నిక

*భూపాలపురం, జులై 19, ప్రభాతవార్త*



మండలంలోని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక శుక్రవారం జిల్లా కార్యక జిల్లా సభ్యులు తొటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతన కమిటీ అధ్యక్షులుగా తడుగుల స్వామి ఉపాధ్యక్షులుగా జాడికర్, ప్రధానకార్యదర్శిగా తుడి కుమారస్వామి, కోశాధికారిగా పోలసాని రవి, గౌరవ అధ్యక్షులుగా బయ్య శ్యామ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు తడుగుల స్వామి మాట్లాడుతూ సభ్యుల సహకారంతో సంఘాన్ని బలోపేతం చేస్తానని అన్నారు. ఫోటోగ్రఫీ వచ్చిన నమ్ముకొని జీవిస్తున్న కుటుంబాలకు ప్రభుత్వ ప్రత్యేక రుణాలు అందించే ఆదుకోవాలని కోరారు. ఫోటోగ్రాఫర్లు తీసే చిత్రాలు తీపి గుర్తులుగా మిగిలిపోతున్న వారి బతుకులు మాత్రం దుర్భారంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో షేక్ ఫరీద్, జాడి వెంకటేష్, రామటెంకి కార్తీక్, ఆకుల శ్రీనివాస్, బత్తిని రమేష్, కళ్లెపు రాజు, మొగుళ్ల నాగరాజు, బానోతు శ్రీనివాస్, దుర్గం సతీష్, జనగాం రమేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### -వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి

### -వేడి చల్లార్చిన నీరు త్రాగాలి

*దుగ్గొండి, జులై 19, ప్రభాతవార్త*



ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్ రాజ్ అన్నారు. మండలంలోని మల్లంపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల గిర్నిబావి మహాత్మజ్యోతిబాపూలె గురుకుల పాఠశాల, శివాజీనగర్ గ్రామంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా 650మంది విద్యార్థులకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు రాకుండా దోమ తెరలు వాడాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ వర్షాకాలంలో వేడి పదార్థాలను తీసుకోవాలన్నారు. కాచ్చి చల్లార్చి వడపోసిన నీరు త్రాగాలన్నారు. వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. మన చుట్టు ఉన్న గుంతలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వనమాల దుర్గ, ప్రిన్సిపాల్ మల్లయ్య, మంజుల, సీహెచ్‌వో సలోమీ, హెచ్‌ఈవో సాంబయ్య, సీహెచ్‌ఈ సంధ్యారాణి, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఏఎన్ఎంలు కోమల, సునిత, ఆశా కార్యకర్త శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## కేయూలో నూతన సెక్యూరిటీ సర్వీసెస్ ఏర్పాటు

*ఎడ్యుకేషన్ కేయూ, జులై 19 ప్రభాతవార్త :*

ఆగస్టు 1వ తేదీ నుంచి కాకతీయ విశ్వవిద్యాలయం క్యాంపస్, విశ్వవిద్యాలయ కళాశాలలు, ఖమ్మం, కొత్తగూడెం పీజీ సెంటర్లలో నూతన సెక్యూరిటీ సర్వీసెస్ ఏర్పాటు చేస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఇన్‌చార్జి వైస్‌ఛాన్సలర్ వాకాటి కరుణ అనుమతులతో ఈ సెక్యూరిటీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మొత్తం విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని విశ్వవిద్యాలయ కళాశాలల్లో 133మంది శిక్షణ పొందిన సెక్యూరిటీని, ఆరుగురు సెక్యూరిటీ పర్యవేక్షకులను, ప్రారంభంలో 11నెలల కాలానికి నియమిస్తు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. సెక్యూరిటీ సంస్థ ఎంపికను టెండర్ ప్రక్రియ ద్వారా విశ్వవిద్యాలయ కమిటీ ఎంపికచేసినట్లు ఆయన తెలిపారు. దీనికి సంబంధించిన ఆర్డర్‌ను రిజిస్ట్రార్ ఆ సెక్యూరిటీ సంస్థ ప్రతినిధులకు అందచేశారు. రిజిస్ట్రార్‌తోపాటు అభివృద్ధి అధికారి ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి, ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్య, సహాయ రిజిస్ట్రార్ సిహెచ్.ప్రణయ్‌కుమార్, సూపరింటెండెంట్ శ్రీనివాస్ ఉన్నారు.

## 84వేల విలువైన పొగాకు ఉత్పత్తులు స్వాధీనం

### - ఇద్దరు నిందితులపై కేసునమోదు

*లింగాలఘణపురం, జూలై 19 ప్రభాతవార్త :*

ప్రభుత్వం నిషేధించిన పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్న ఇరువురు వ్యక్తులనుంచి రూ.84వేల విలువైన పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులపై కేసునమోదు చేసినట్లు సీఐ ఎలబోయిన శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలమేరకు లింగాలఘణపురం మండలం కుందారం క్రాస్‌రోడ్డువద్దగల మహేష్ టీ స్టాల్ లో పొగాకు ఉత్పత్తుల గురించి పోలీసులు తనిఖీలు చేపట్టగా ప్రభుత్వ నిషేధిత అయినటువంటి మీరాజ్, సాగర్ గుట్కాప్యాకెట్లు లభించడంతో అవి ఎక్కడినుంచి వచ్చాయని విచారించగా జనగామలోని అంబేద్కర్‌నగర్‌లో నివసిస్తున్న ఎండి.యాకూబ్‌పాషా అనే అతడు తనకు విక్రయించాడని తెలుపగా పోలీసులు నిందితుడు మహేష్‌ను తీసుకొని జనగామలోని అంబేద్కర్‌నగర్‌లో నివసిస్తున్న యాకూబ్‌పాషా వద్దకు వెళ్లి విచారించి అతడి వద్ద నుంచి రూ.84,560విలువైన ప్రభుత్వ నిషేధిత పొగాకు ఉత్పత్తులు స్వాధీనం చేసుకున్నట్లుతెలిపారు. ఈసందర్భంగా సదరు ఇద్దరు నిందితులపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

### -మంత్రి పొన్నంకు రుణపడి ఉంటాం

### -మండల శాఖ గీతా కార్మికులు

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*



మండల కేంద్రంలో కల్లుగీతా కార్మికులు గౌడ సంఘంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడుతూ.. రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు గీత కార్మికులు రుణపడి ఉంటామని ఈ సందర్భంగా అన్నారు. కులవృత్తులకు చేయూతనిచ్చి సేఫ్టీ బెల్టులతో పాటు కుల వృత్తులను ఆదుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి, అలాగే కార్మికులకు టూ వీలర్లతో పాటు తాటి వనం పెంచుకొనుటకు 5 ఎకరల భూమిని గౌడ్ కులస్తులకు కేటాయించాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జనగాని లక్ష్మీనారాయణ గౌడ్‌తోపాటు గౌరవ సలహాదారుడు యాదగిరి గౌడ్, ప్రధాన కార్యదర్శి పంజాల చాటరి గౌడ్, ఉపాధ్యక్షులు పెరుమండ్ల లచ్చయ్య గౌడ్, క్యాషియర్ శ్రీపతి సదానందం గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కుమారస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ

### -రేవంత్ రెడ్డికి, పొన్నం ప్రభాకర్‌కు ధన్యవాదాలు

### -మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*



మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని, ఎన్నికల మేనిఫెస్టోలో పొందపరచిన రెండు లక్షల రుణమాఫీ చేసి తీరామని, మొదటి విడతలో లక్ష రూపాయల రుణమాఫీ అయిందని, కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ అని ఎల్కతుర్తి కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ సమావేశంలో అన్నారు. 2 లక్షలతో పాటు ఆరు గ్యారెంటీలను కూడా చేయడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని, మరొక్కసారి సమావేశంలో గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలో ముంపుకు గురికాకుండా బాక్స్ కల్వర్ట్ మంజూరు చెయ్యాలి

### -ఎస్సీ కాలనీ వాసులు

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*

ఎల్కతుర్తి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో జగన్ మాట్లాడుతూ.. మంత్రి పొన్నం ప్రభాకర్‌కి ధన్యవాదములు తెలిపారు. గత ప్రభుత్వం తప్పుడు నిర్ణయం, గత పాలకుల అనాలోచిత వైఖరి వాళ్ళ, జాతీయ రహదారి కోసం ప్రాజెక్ట్ సర్వే రిపోర్ట్‌లో సర్వీస్ రోడ్, బాక్స్ కల్వర్ట్ లేదు. ఈ సమస్యను, స్థానిక కాంగ్రెస్ నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి సంబంధిత జాతీయ రహదారి సంస్థ ఢిల్లీ అధికారులతో మాట్లాడారని అన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి...

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



వర్షాలకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి అన్ని శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇరిగేషన్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పోలీసు అధికారులతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ...జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదు అవుతున్నదున అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రతి అధికారి తమ విధులు నిర్వహించే కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కార్యస్థానాల్లో ఉండడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో స్పందించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామాలలో పురాతన ఇళ్లలో ఉండే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వాగులు, కల్వర్టుల వద్ద ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. చెరువులు, కుంటలను నిరంతరం పర్యవేక్షించాలని నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రక్షణ చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ప్రమాదం జరగకముందే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. మంచినీరు కలుషితం కాకుండా పైపులైన్ల లీకేజీలను గుర్తించి మరమ్మత్తులు చేపట్టాలని అన్నారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటిని వినియోగించేలా అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలలో నీటి నిల్వలు ఉండకుండా దోమలు, ఈగలు వ్యాప్తి నియంత్రణకు ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని తెలిపారు. డ్రైడే లో అన్ని శాఖల అధికారులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మురుగునీటి నిల్వల్లో ఆయిల్ బాల్స్ వేయించాలని అన్నారు. నిల్వ ఉన్న నీటిని తొలగించాలని తెలిపారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలని అన్నారు. గర్భిణీ స్త్రీలను గుర్తించి ముందస్తు జాగ్రత్తగా ఆసుపత్రులకు తరలించాలన్నారు. ఇప్పటివరకు హై రిస్క్ ఉన్న 11 మంది గర్భిణీలను ఆసుపత్రులకు తరలించడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో జ్వరాల బారిన పడినవారిని గుర్తించి మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అన్నారు. వైద్య సేవలకు 7893323750 నంబర్‌కు సంప్రదించాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. గత సంవత్సరం జరిగిన ప్రమాదాలు పునరావృతం కాకుండా తగు రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి రోజూ గోదావరి వరద ప్రవాహం ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని, చెరువుల మత్తళ్లకి ఇనుప చేపల వలలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని మండలాలలో అత్యవసర పరిస్థితులలో అందుబాటులో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. గ్రామాలు, మున్సిపాలిటీలో ముమ్మరంగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని, ప్రజలు వ్యాధులు బారినుండి రక్షించాలని తెలిపారు. రూరల్ వాటర్ సప్లై శాఖ ద్వారా క్లోరినేషన్ మంచినీటి పరీక్షలు నిర్వహించి పరిశుభ్రమైన మంచినీరు అందించాలని తెలిపారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ అన్ని మండలాలలో అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సహకారం తీసుకోవాలని తెలిపారు. గత సంవత్సరం వరదలు సంభవించినప్పుడు పోలీసు సిబ్బంది కీలక పాత్ర పోషించారని ప్రత్యేకంగా మన జిల్లాలో ఒక వాటర్ బోటు 10 మంది శిక్షణ పొందిన పోలీసులతో డిస్ట్రిక్ట్ రిజర్వుడు ఫోర్స్ టీం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితులలో వారి సేవలను వినియోగించుకోవాలని, ఏదైనా అత్యవసర సేవలకు 100 నంబర్‌కు కాల్ చేయాలని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆర్డీవో మంగీలాల్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మొక్కలతోనే మానవ మనుగడ

**-భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు**
**-చిట్యాల పోలీసులు ఆధ్వర్యంలో వన మహోత్సవం...**
**-పాఠశాలలో మొక్కలు నాటి ఆదర్శంగా నిలిచిన పోలీసులు..**

*చిట్యాల, జూలై 19, (ప్రభాతవార్త)*

మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని డీఎస్పీ సంపత్ రావు అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రైమరీ స్కూల్, ఎస్సీ బాలికల వసతి గృహంలో చిట్యాల పోలీసులు ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టి మొక్కలు నాటారు. తోలుత బస్టాండ్ సెంటర్ నుండి డీజే సప్పులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డీఎస్పీ సంపత్ రావు హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పర్యావరణ పరిరక్షణ ప్రి పౌరుడుపై ఉందన్నారు. మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని కోరారు. కాలుష్యం వల్ల అనేక శ్వాసకోస వ్యాధులు బారినపడి అనేకమంది ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కాలుష్య నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యం అలవడుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి వాతావరణాన్ని పరి రక్షించాలని పిలుపునిచ్చారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.



కార్యక్రమంలో సీఐ మల్లేష్, ఎస్సైలు శ్రావణ్ కుమార్, రవి కుమార్, శ్యాఖాన్, ఎంపీడీవో జయశ్రీ, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, హోంగార్డులు, పాఠశాల హెడ్మాస్టర్లు రఘుపతి, తిరుపతి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, ఉపాధ్యాయులు రాజమౌళి, నీలిమారెడ్డి, సదయ్య, శ్రీనివాస్, సామాజిక సేవా సంస్థ బాధ్యుడు సర్వం శరత్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రామప్ప తూములపై పెరుగుతున్న వృక్షాలు

**తొలగించని ఐబి అధికారులు**
**ఇలాగే ఉంటే పొంచి ఉన్న ప్రమాదం**

*ములుగు, జూలై 19, (ప్రభాతవార్త)*



ములుగు జిల్లాలోనే ప్రధాన జలా శయమైన రామప్ప సరస్సు తూముపై వృక్ష జాతి మొక్కలు పెరుగుతున్నాయి. ఈ వృక్ష జాతి మొక్కల వలన తూములకు ప్రమాదం పొంచి ఉన్నట్లు పలువురు పేర్కొంటు న్నారు. ఇటీవల ఖరీఫ్ సీజన్‌కు సాగు నీటిని విడుదల చేసిన ఐబి డీఈ, ఐబి ఏఈలు తూముపై కొబ్బరి కాయలు కొట్టి ఆయకట్టు రైతులకు నీటిని విడుదల చేశారు. తూముపై పెరిగిన వృక్ష జాతి మొక్కలు రోజు రోజుకు పెరుగుతూ పెద్దగా అయ్యే పరిస్థితి నెలకొని చెట్ల వేర్లు తూము గోడల్లోకి పోయి నెర్రెలు పట్టే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి చిన్న చెట్లే కదా అని చూడకుండా వెంటనే వాటిని తొలగించి తూముకు పొంచి ఉన్న ప్రమాదం నుండి కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## దోమల నివారణపై చర్యలెక్కడ..?

**-మూలకు చూరిన యంత్రాలు**
**-విజృంభిస్తున్న దోమలు**
**-కానరాని నివారణ చర్యలు**

*పరకాల-(ప్రభాతవార్త):*

పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా దోమల్ని అరికట్టేందుకు కొనుగోలు చేసిన ఫాగింగ్ యంత్రాలు మూలకు చేరాయి.ఓ వైపు నిర్వహణ భారం.. మరోవైపు వాటి వినియోగంపై సిబ్బందికి అవగాహన లేక నిరుప యోగంగా మారాయి.దోమల బెడదతో వ్యాధులు విజృంభిస్తున్నాయి.కాలువల్లో చెత్తాచెదారం,ఆవాస ప్రాంతాల్లో వర్షపునీరు నిలిచిపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్త చేస్తున్నారు.ఫాగింగ్ అశుభ్రం ఒక వైపు పూడికతీయని మురికి కాలువలు ఉండడంతో దోమల బెడద రోజు రోజుకు తీవ్రమౌవుతుంది.ఈ సమస్యను తీవ్రంగా తీసుకోవలసిన అధికారులు ఏనాడు సమస్యను పట్టించుకోకపోవడంతో దోమల నివారణపై పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోలేకపోవడం వలన దోమల బెడద తీవ్రంగా ఉంది.పగలు,రాత్రి అని లేకుండా స్వైర విహారం చేస్తూ ప్రజలకు నిద్ర లేకుండా చేస్తున్నాయి.ఇప్పటికే విస్తారంగా వర్షాలు కురుస్తుండగా పట్టణంలో ఎక్కిడక్కడ నీరు నిలిచిపోతోంది.పారిశుద్య నిర్వహణ అంతంతమాత్రంగానే ఉంది.దీంతో దోమలు విజృంభిస్తున్నాయి.ఇప్పటికే చాలామంది మలేరియా, టైఫాయిడ్ వైరల్ జ్వరాలతో ఆసుపత్రుల్లో చేరుతున్నారు.రోజురోజుకూ వ్యాధిగ్రస్థుల సంఖ్య పెరుగుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధుల్లో చలనం లేకపోవడం పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**దోమల నివారణకు ప్రత్యేక చర్యలేవీ..?**

దోమల నివారణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.వట్టణంలోని పలు ప్రాంతాల్లో దోమలు విజృంభిస్తుండడంతో ఫాగింగ్ చేసి దోమలను అరికట్టాలని కోరుతున్నారు.సాయంత్రం అయ్యి ందంటే చాలు దోమలు విపరీతంగా





వస్తు న్నాయని సాయంత్రం వేళలలో ఫాగింగ్ చేయాలని కోరుతున్నారు. పారిశుధ్య నిర్వహణ కొన్ని ప్రాంతాల్లో అధ్వానంగా తయారైందని చెత్త పేరుకుపోయి దోమలు వృద్ధి చెందుతున్నాయని ఎప్పటి చెత్త అప్పుడే తీసి వేసేలా పారిశుధ్య నిర్వహణ ఉండేలా సంబంధిత అధికారుల చర్యలు తీసుకో వాలని కోరుతూన్నారు.దోమల నివారణకు తీసుకోవాల్సి న జాగ్రత్తలపై కూడా అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరుతున్నారు.

**మూలన ఫాగింగ్ యంత్రాలు...**

ఫాగింగ్ యంత్రాలు ఉన్నా ముట్టుకోవడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.కాగా ఇప్పటికైనా పరిశుభ్రత పై దృష్టి సారించకుంటే దోమలు వ్యాప్తి చెంది రోగాలు ప్రబలే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.ఉన్నతాధికారులు దోమల నివారణ కోసం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## తప్పుల సవరణలకు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు

*పరకాల-(ప్రభాతవార్త):*



ఆరు గ్యారెంటీల అమలు కోసం అర్హుల నుంచి ప్రభుత్వం దర ఖాస్తులు స్వీకరించిన విషయం విధి తమే. మహాలక్ష్మీ, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత, రైతు భరోసా తదితర పథకాల కోసం అప్పట్లో ఆశావహులు భారీగా దరఖాస్తులను అందించారు.కానీ లబ్దిదారులు వారి వివరాలు నమోదు విషయంలో తప్పులు దొర్లడం చేత చాలా మంది సంక్షేమ పథకాలు అమలుకు నోచుకోని పరిస్థితి ఏర్పడింది.తప్పులు దొర్లిన దరఖాస్తులను సవరించేందుకు ప్రభుత్వ కార్యా లయంలో మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది.దీంతో సవరణలు కోసం ప్రజలు తరలి వస్తున్నారు. కానీ అధికారులు అందుబాటులో ఉండటం లేదని పనులు మానుకొని మూడు రోజుల నుండి ఎంపీడీవో కార్యాలయం చుట్టూ తిరిగి నా పని కావడం లేదని లబ్దిదారులు వాపోతున్నారు.కొందరు అయితే ఇక పని కాదని వెళ్లి పోతున్నారు. అప్పట్లో గ్రామాలలో దరఖాస్తుల స్వీకరించినట్లే ఇప్పుడు కూడా అధికారులు గ్రామానికి వచ్చి దరఖాస్తులు స్వీకరించాలని కోరు తున్నారు. సుదూర ప్రాంతాల నుంచి వస్తున్నాం తప్పుల సవరణ చేస్తారా చెయ్యరా అని అధికారులను నిలదీస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అన్నట్టుగా ప్రజా పాలన లేదని,స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కల్పించుకొని అధికారులకు ఈ తప్పుల సవరణ విషయంలో సరైన మార్గదర్శకాలను దిశ నిర్దేశం చేయాలని కోరుతున్నారు.

# విద్యార్థుల సంఖ్యపెంచేందుకు కృషిచేయాలి

**- వైద్యసిబ్బంది పనితీరు మెరుగుపర్చుకోవాలి**
**- రికార్డులను అప్‌డేట్ చేయాలి**
**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

పాఠశాలలో అన్నిసౌకర్యాలు ఉన్నందున విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు, అధికారులు కృషిచేయాలని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు. శుక్రవారం కొడకండ్ల మండలం పాఖాల గ్రామాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సందర్శించారు. ఈసందర్భంగా మండల ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని, తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షియల్ స్కూల్‌లను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో అన్నిసౌకర్యాలు ఉన్నందున విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు, అధికారులు కృషిచేయాలన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రంలోని విద్యార్థులతో మాట్లాడి పౌష్టికాహారం కోసం విద్యార్థులకు





అందించే గుడ్లను, వేయింగ్ మిషన్‌తో విద్యార్థుల ఎదుగుదలను పరిశీలించారు. విద్యార్థిని విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని తెలిపారు. వానకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని పారిశుధ్యంపైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పాఖాల మండల ప్రాథమికోన్నత పాఠశాలలో వనమహోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా మొక్కను నాటారు.

**- వైద్యసిబ్బంది పనితీరు మెరుగుపర్చుకోవాలి.:**

కొడకండ్ల పీహెచ్‌సీని సందర్శించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా రిజిష్టర్‌ను పరిశీలించి ఓపీ నమోదును పెంచాలని తెలిపారు. అలాగే వైద్యసిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని ఈసందర్భంగా సూచించారు. ప్రభుత్వ ఆస్ప త్రులలో ప్రసవాలు ఎక్కువగా జరగాలని, గర్భిణీ స్త్రీలతో నిరంతరం వైద్య సిబ్బంది ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకోవాలని నిర్లక్ష్యం చేయ వద్దన్నారు. ఈసందర్భంగా గర్భిణీస్త్రీలకు వైద్యసిబ్బంది అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది పనితీరును మెరుగు పర్చుకోవాలని, నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

**- రికార్డులను అప్‌డేట్ చేయాలి.:**

తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా రెవెన్యూ అధికారులు ధరణి దరఖాస్తులపై



పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించామని, కొత్తగా పదమూడు మాత్రమే వచ్చాయని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులను కూడా తక్షణమే పరిష్కరించాలని, రికార్డు రూమ్‌కు సంబంధించి రికార్డులన్నీ అప్‌డేట్ చేస్తుండాలని, కులధ్రువీకరణ, ఆదాయం ధ్రువీకరణ తదితర పత్రాలు సకాలంలో జారీచేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, నోడల్ అధికారి గ్రేస్ కేజియా రాణి, తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్‌కుమార్, తమ్మి, టీఎస్ఈడబ్ల్యు ఐడీసీ డీఈ కృష్ణకుమార్, ఏఈ రమేష్, జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ సుధీర్, పీహెచ్‌సీ డాక్టర్ హరికృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయనెక్కడ..?

### మొదటి పేజి తరువాయి

మామ అనిపిస్తున్నాడు. ఎక్కడ దొరకడు ఎవరికి చిక్కడు అన్ని తాను అయ్యి వ్యవహరిస్తున్నాడు. ఇప్పుడు మీటింగ్‌లని సర్దిచెప్తూ వ్యవహరిస్తున్నాడు జీవోలను అసరా చేసుకుని తన ఇష్టం వచ్చిన రీతిలో వివరిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. వరంగల్ మహానగరంలోని మున్సి పాలిటి పరిధిలో మూడు మీటరు దాటని ప్రతి బహుళ కమర్షియల్ అంతస్తు బిల్డింగ్‌లకు తనిఖీలు చేసి మున్సిపాలిటి పర్మిషన్ ప్రకారం నిబంధనలకు అనుగుణంగా లోబడి బహుళ అంతస్తుల నిర్మాణం చేపడితే అగ్నిమాపక అధికారి పర్మిషన్ ఇస్తాడు ప్రస్తుతం వరంగల్ ఏ ఒక్క బిల్డింగ్ నిబంధ నలకు లోబడి నిర్మాణం జరగడం లేదు. ప్రతి నిర్మాణానికి అగ్నిమాపక పర్మిషన్ తప్పనిసరి.

**నకిలీ పట్టాలతో పర్మిషన్.....**

వరంగల్ మహానగరంలో ఏ ఒక్క బిల్డింగ్ అనుమతుల ప్రకారం నిర్మాణం లేదు. దీనివల్ల అగ్నిమాపక శాఖ అనుమతి పత్రాలు ఇవ్వడం లేదు. దాని స్దానంలో అగ్నిమాపక పత్రాలు నకిలీ చాలా మంది వాడుతున్నట్లు సమాచారం. నిబంధనల లోబడి ఎవరు నిర్మాణం చేయడం లేదు. కాబట్టి వ్యాపారం చేసి ఏ వ్యాపారస్తుడైన నకిలీ దృవ పత్రాలు చూపెడుతూ పర్మిషన్ తీసుకొని వ్యాపారం జరుగుతున్నట్లు మాట్లాడుకుంటున్నారు.

**సీనియర్ అగ్నిమాపక శాఖ అధికారి సమాచారం దాటివేత...**

నగరంలో నడుస్తున్న నకిలీ అగ్నిమాపక శాఖ దృవపత్రాలు వివరాలు అట్టి సీనియర్ అగ్నిమాపక అధికారి దగ్గర ఉండటం లేదు. కనీసం తాను స్వయంగా అప్రూవల్ ఇచ్చిన వివరాలు అడిగిన సమాదానం దాటవేస్తున్నాడు. కొన్ని రోజులుగా కంప్యూటర్ రిపేర్‌లో ఉందని మరి కొద్ది రోజులుగా ఆపరేటర్ బదిలీ అయ్యాడని, నాకు పనులు చాలా ఉనానయని నేను కొంచెం బిజీ అని సమాధానం చెబుతూ వరంగల్ మున్సిపాలిటీ అగ్నిమాపకశాఖ జిల్లా అధికారి రోజుకోమాట మాట్లాడుతూ దాటేస్తున్నాడు. జిల్లాలో ఏ కమర్షియల్ బిజినెస్ ప్రారంభించాలన్న అట్టి బిల్డింగు అగ్నిమాపకశాఖ తన ఎన్‌వోసి ఇవ్వవలసిన అవశ్యకత అవసరం ఉంది. దీనివల్ల కమర్షియల్ కాంప్లెక్స్‌లో మల్టిపుల్ బిల్డింగ్స్‌లో ఎలాంటి అగ్నిప్రమాదాలు జరగకుండా జాగ్రత్తపడే అవకాశం ఉంటాయి.కానీ నేడు అట్టి శాఖే నిర్లక్ష్యం వహిస్తూ వుండడంతో నకిలీ ద్రువపత్రాలు పేరుతో ఎంతో మంది వ్యాపారస్తులు తన వ్యాపారులు యదేచ్ఛగా నడిపిస్తున్నారు. అదే శాఖ విచ్చలవిడిగా డబ్బులకు లోబడి పర్మిషన్ ఇస్తూ సహకరిస్తున్నారు. ఇప్పటికి ఆశాఖ వద్ద ఎంతమంది తన వద్ద పర్మిషన్ తీసుకొని వ్యాపారస్తులు వ్యాపారం చేస్తున్న ఒక్క డేటా లేదు.ఇప్పటికైనా సంబంధిత కలెక్టర్లు జోక్యం చేసుకొని అగ్నిశాఖపై నిఘా వేయాలని నగర వాసులు కోరుకుంటున్నారు.

# వరంగల్ వార్త

## చెట్లను తొలగించిన ఎస్సై శ్రీనివాస్

ఐనవోలు,ప్రభాతవార్త



మండలంలోని పంతిని గ్రామ శివారులో నర్సింహులకుంట నుండి వచ్చే కాలువలోని చెట్లను ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో పోలీసు సిబ్బందితో కలిసి జెసిపి సహాయంతో తొలగించారు.ప్రతి ఏటా వానకాలం నర్సింహులకుంట నుండి కాలువ ద్వారా వరద నీరు వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపైకి ప్రవహించి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగు తున్న నేపథ్యంలో ముందస్తుగా ఎస్సై అట్టి కాలువలోని ముళ్ల చెట్లను తొలగించారు.అంతేకాకుండా జాతీయ రహదారిపైకి వరద నీరు చేరకుండా రోడ్డుకు అడ్డుకట్టగా మొరం పోయించారు.పోలీసు కానిస్టేబుల్స్ మునిగాల రాజు,మేర శ్రీనివాస్ ఉన్నారు.

# చదువుతోనే ఏదైనా సాధ్యం

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు

ఐనవోలు,ప్రభాతవార్త

జీవితంలో ఉన్నత స్దానాలకు చేరుకోవాలంటే చదువుతోనే సాధ్యమౌతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అన్నారు.శుక్రవారం మండలంలోని ఒంటిమామిడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో ప్రధానో పాధ్యాయులు ప్రతాప్ రత్నకుమార్ అధ్యక్షతన హన్మకొండ రోటరీ క్లబ్ బాధ్యులు కోరే చంద్రమొగిళి ఆధ్వర్యంలో ఎనిమిదవ తరగతి విద్యార్థినిలకు సైకిళ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు హాజరై విద్యార్థినిలు సాయి నైమిషా, హేమలత,రజిని ప్రియలకు సైకిళ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు.పాఠశాలలో మౌలిక సదుపాయాలు,ఆట స్దలం లైబ్రరి డ్యూయల్ డెస్కులు వంటి తదితర సమ కూర్చుటకు దాతలు ముందుకు రావాలని ఆయన పిలుపు నిచ్చారు. పాఠశాల అభివృద్ధి చెందడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యా యుల పాత్రఎంతో స్ఫూర్తిదా యకమన్నారు. ఏళ్ల తరబడి ఉన్న పాఠశాల బైఫర్కేషన్ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెటమహేందర్‌గౌడ్,మాజీ సర్పంచ్ ఆడెపు దయాకర్, గ్రామ పార్టీ



అధ్యక్షులు గిరుక రాజు,బిరగెల భాస్కర్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సకినాబే,పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పెండ్లి నవీన్, మండల,జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# చినుకుపడితే సెలవే

### చిరుజల్లుకే కురుస్తున్న ఏటూరు పాఠశాల భవనం
### మరమ్మత్తులు జరిగిన ఏడాదిలోపే నూరేళ్లు
### ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లోపం
### కాంట్రాక్టర్ అక్రమాలకు నిలువెత్తు సాక్ష్యం

కన్నాయిగూడెం ప్రభాతవార్త:

కన్నాయిగూడెం మండలంలోని ఏటూరు గ్రామ పంచాయితీలో గల పాఠశాల భవనం చిన్న వర్షానికే కురుస్తోంది. దీనితో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చేసేదేమిలేక ఆ పాఠశాల ఉపాధ్యాయులు మధ్యాహ్నం సమయానికే విద్యార్థులను పాఠశాల నుండి ఇంటికి పంపించి వేస్తున్నారు. గత కొద్ది నెలల క్రితమే మండలానికి చెందిన ఓ ప్రజా ప్రతినిధి గుత్తేదారుగా వ్యవహరిస్తూ పాఠశాల మరమ్మత్తుల్లో భాగంగా స్లాబ్ కురవకుండా లక్షల రూపాయలతో మరమ్మత్తు చేసినట్టు తెలుస్తోంది. రూ.లక్షల రూపాయలు ఖర్చు పెట్టి మరమ్మత్తులు చేసినట్టు చెప్పుకుంటున్న పాఠశాల ఏడాది కూడా నిండకుండానే శిధిలభవనాన్ని తలిపిస్తోంది.






నాసిరకంగా పనులు చేసి పాఠశాల భవనానికి రంగులు వేసి నిధులు దిగ మింగారని విద్యార్థుల తల్లి దండ్రులు ఆరోపిస్తున్నారు. ఇంత నిర్లక్ష్యంగా నాణ్యత లోపంతో పాఠశాల మరమ్మతు పనులు చేస్తుంటే సంబంధిత ఇంజనీరింగ్ అధి కారులు ఏం చేశారనే ప్రశ్నలు వినబడుతున్నాయి. నాణ్యత ప్రమాణాలను, నిబం ధనలను తుంగలో తొక్కి నాసి రకంగా చేసిన మరమ్మత్తులకు బిల్లులు ఎలా చేశారో ఇంజనీరింగ్ అధికారులు తెలపాల్సి ఉంది.

## టోల్ ఫ్రీ నెంబర్లు సద్వినియోగం చేసుకోండి

### జిడబ్ల్యుఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

*పోచమ్మ మైదాన్, జులై 19, ప్రభాతవార్త*

వర్షాకాలం దృష్ట్యా అత్యవసర సమయంలో సహాయ నిమిత్తం టోల్‌ఫ్రీ నెంబర్ : 18004251980, వాట్స్‌వ్ నెంబర్ : 7997100300 మొబైల్ నెంబర్ : 970999645లను సంప్రదించాలని జిడబ్ల్యుఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ప్రజలకు సూచించారు. శుక్రవారం ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, ఇప్పటి వరకు స్వీకరించిన ఫిర్యాదులు, పరిష్కరణ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో భారీ వర్షాలు కురు స్తాయని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో నగర ప్రజలు ము ఖ్యంగా లోతట్టు ప్రాంత ప్రజలు అప్ర మత్తంగా ఉండా లని సూచిం చారు. అంతే కాకుండా వర్షానికి, వరదకు సంబంధించిన




సమస్యలను మాన్‌సూన్ కంట్రోల్ రూమ్‌కు ఫోను ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత అధికారులు, డిఆర్ఎఫ్, సహాయ ప్రత్యేక బృందాలు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటారని కమిషనర్ తెలిపారు. కమిషనర్ వెంట బల్దియా సెక్రటరీ విజయలక్ష్మి, సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:



ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శుక్రవారం కాజిపేట దర్గాలోని బస్తీ దావకఖానను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్తీ దవఖానకు సంబంధించిన గదులను, వైద్యులు, సిబ్బంది, ప్రజలకు వైద్య సేవలు అందించే రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. వైద్యులు సిబ్బంది హాజరు గురించి కలెక్టర్ ఆరా తీశారు. వైద్య సేవల కోసం అక్కడికి వచ్చి పేషంట్లతో మాట్లాడి ఆసుపత్రులలో అందిస్తున్న మందుల లభ్యత వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు సిబ్బందితో కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ వైద్య సేవల కోసం వచ్చే వారికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా భరోసానందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇమ్యూనేషన్ అధికారి, బస్తీ దవఖానాల నోడల్ అధికారి ఇఫ్తేకారుఅహ్మద్, మెడికల్ అధికారి వివేక్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 పరీక్షలు వాయిదా

### -డిసెంబర్‌కి వాయిదా వేసిన ప్రభుత్వం

హన్మకొండజిల్లా బ్యూరో-ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-2 పరీక్షలకు వాయిదా వేసింది. డీఎస్సీ పరీక్షల నేపథ్యంలో గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేయాలని అభ్యర్థులు కోరవడడంతో ఈ నిర్ణయం తీసుకుంది. గతంలో నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 7, 8 తేదిలలో పరీక్షలను నిర్వహించాలని తొలుత రాష్ట్ర ప్రభుత్వం బావిచంఇనప్పటికి డీఎస్సీ పరీక్షలను దృష్టిలో పెట్టుకొని డిసెంబర్‌కు వాయిదా వేసింది

# కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం



**రఘునాథపల్లి, జూలై 19 ప్రభాతవార్త :** మండలకేంద్రంలోని ఏఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా రఘునాథపల్లి మండలానికి చెందిన 160మంది లబ్ధిదారులకు రూ.1కోటి 60లక్షల 18వేల 560 విలువగల కల్యాణలక్ష్మీ చెక్కులను, అదేవిధంగా 22మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ.5.23లక్షల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణీ చేశారు. రైతుసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడుమాసాలే అయినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంక్షేమ కార్యక్రమాలు ఎక్కడా ఆగకుండా పేదవారిని ఆదుకుంటున్నారని స్పష్టంచేశారు. గురువారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షరూపాయల లోపు పంట రుణాలను తీసుకున్న రైతులందరికి రుణమాఫీ చేశారన్నారు. ఆగస్టు చివరి వరకు రెండులక్షల రూపాయల పంట రుణాలను తీసుకున్న రైతులందరికి రుణమాఫీ జరగబోతుందని ఈసందర్భంగా తెలిపారు. నరేంద్రమోడీ మూడోసారి ప్రధానిగా పదవీబాధ్యతలు చేపట్టినా ఏనాడూ రైతులను పట్టించుకోలేదన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రెండులక్షల రుణమాఫీ చేస్తామని రాహుల్‌గాంధీ ఇచ్చిన మాటను సీఎం రేవంత్‌రెడ్డి నెరవేర్చారన్నారు. అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధి తన ధ్యేయమని కడియంశ్రీహరి స్పష్టం చేశారు. రఘునాథపల్లి మండల అభివృద్ధికి కృషిచేస్తా నన్నారు. నియోజకవర్గంలో ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకరావాలని, ప్రజలం దరి భాగస్వామ్యంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో కొమురయ్య, తహసీల్దార్ పురం యుగంధర్, కంచనపల్లిపాక్స్ చైర్మన్ చీమలపాటి రవి, మాజీ ఎంపీపీ మేకల వరలక్ష్మీ, మాజీ జడ్పీటీసీ మారజోడు రాంబాబు, లింగాలజగదీష్‌చందర్‌రెడ్డి, బొల్లం అజయ్, సర్పంచ్‌ల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు పోకల శివకుమార్, పార్టీ మండల అధ్యక్షులు కోళ్లరవిగౌడ్, నామాల బుచ్చయ్య, లోనెశ్రవణ్‌కుమార్, ఆర్ఐలు బలరం, శ్రీనివాస్, శ్రీకాంత్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రాంతి గ్రామైక్యసంఘం వార్షిక మహాసభ

**రఘునాథపల్లి, జూలై 19 ప్రభాతవార్త :** క్రాంతి గ్రామైక్యసంఘం 15వ వార్షిక మహాసభలు శుక్రవారం మండలకేంద్రంలోని స్థానిక కమిటీ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని సంఘం అధ్యక్షురాలు మినుముల లక్ష్మీ మహాసభకు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ మైనావతి, నవభారతి మండల సమైఖ్య ఏపీఎం సారయ్య పాల్గొన్నారు. సంఘాన్ని ఉద్దేశించి బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ జూలై నెలలో 10సంఘాలకు 2కోట్ల రుణాలు ఇవ్వడం జరిగిందని, అన్నిసంఘాలు రుణాలు తీసుకుని ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవాలని సూచించారు. అనంతరం ఏపీఎం సారయ్య మాట్లాడుతూ గ్రామసంఘంను ఉద్దేశించి క్రాంతి గ్రామసంఘం మండలంలో ఉన్న అన్ని గ్రామ సంఘాల కన్నా ఏ గ్రేడ్ గ్రామ సంఘంగా ఉన్నదని కొనియాడారు. ఈసంవత్సరం కోటి రూపాయల టర్నోవర్ 30లోల ఆదాయంతో గ్రామసంఘం నడుస్తుందని అభినందించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ ఫీల్డ్ ఆఫీసర్ మనోజ్, ఎంఎస్ అకౌంటెంట్ శివారెడ్డి, సీసీ ఎల్లస్వామి, వీఓఏ పద్మావతి, కార్యదర్శి రంగుశ్రీవాణి, కోశాధికారి కందుల శిరీష, వీఓ ఓబి సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఆటవస్తువులు-నోట్‌బుక్స్ పంపిణీ

**పాలకుర్తి, జూలై 19 ప్రభాతవార్త :**



పాలకుర్తి మండలం వావిలాల గ్రామంలో జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు సుమారు పదివేల విలువైన ఆటవస్తువులు, విద్యార్థుల చేతిరాత బాగుండాలని తెలుగు, హిందీ, ఇంగ్లీష్ హ్యాండ్‌రైటింగ్ నోట్‌బుక్స్‌ను 130మంది విద్యార్థులకు సుమారు 25వేల విలువైన వాటిని పాఠశాలకు అందచేసినట్లు మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన దాతృత్వానికి పాఠశాల ఎప్పుడూ రుణపడి ఉంటుందని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని విద్యార్థులు రవీందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉచిత మెగా వైద్యశిబిరం

**తరిగొప్పుల, జూలై 19 ప్రభాతవార్త :**



తరిగొప్పుల మండలకేంద్రంలోని మేరీ లూయిస్‌స్లేటర్ మెమోరియల్ హాస్పటల్ నందు డాక్టర్ కె.ఎం.జాన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరంను శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా శిబిరానికి వందలసంఖ్యలో ప్రజలు హాజరై అన్నిరకాల వైద్యసేవలను వినియోగించుకున్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ జెపానియా, కరోలైన్, వైదేహి కాజా, గౌతమ్, రీనా, పీటర్, ఫాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి

**పాలకుర్తి, జూలై 19 ప్రభాతవార్త :** తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డీవీఆర్.శర్మ, జనరల్ సెక్రటరీ ఆనంద్‌శర్మ శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో కలిసి అర్చక ఉద్యోగుల సమస్యలు తెలియచేసినట్లు తెలిపారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ తెలంగాణలో అర్చకుల బదిలీలు చేయకూడదని, దేవాదాయ చట్టం, ఆగమాలు మాత్రమే కాకుండా స్థానికంగా ప్రతీ దేవాలయంలో ఆచారాలు, పద్ధతులు ఉంటాయని భగవంతునికి భక్తునికి అనుసంధాన కర్తలు అర్చకులు అని, ధర్మపరిరక్షణకు కృషి చేస్తున్నారని అర్చకులు ముఖ్యమంత్రికి తెలియచేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా ముఖయమంత్రి సెక్రటరీ సీనియర్ ఐఏఎస్ శేషాద్రికి అర్చకుల బదిలీలు



ఆపాలని ఆదేశాలు ఇచ్చారని శర్మ తెలిపారు. దేవాదాయ శాఖలో ఐదేళ్లకుపై పనిచేస్తున్న అర్చక ఉద్యోగులను రెగ్యులర్ చేయడం, ఒకేశాఖ ఒకే వేతన విధానంలో భాగంగా అర్చక ఉద్యోగులు ఈఏఎఫ్ ద్వారా వేతనాలు అందించడం, 65సంవత్సరాలు సేవలందించిన అర్చకులకు 61సంవత్సరాలు సేవలు చేసిన సిబ్బందికి ప్రస్తుతం 2లక్షల రూపాయలు మాత్రమే పదవీ విరమణ సందర్భంగా దేవాదాయ శాఖ చెల్లిస్తుందని, కనీస పెన్షన్ అమలు చేయాలని, దేవాదాయ శాఖకు సంబంధించిన భూముల రక్షణకు రాష్ట్ర స్థాయిలో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని, దేవాలయ సిబ్బందికి ఈవోల ప్రమోషన్స్ త్వరితగతిన చేపట్టాలని, అర్చక ఉద్యోగులకు కూడా ఇతర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి హెల్త్‌కార్డులు అందచేయాలని కోరినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించి కృషిచేస్తానని తెలిపారన్నారు. ఈసందర్భంగా డీవీఆర్ శర్మ, ఆనంద్‌శర్మలు దైవప్రసాదాన్ని, శేషవస్త్రాలు అందచేసి ఆశీర్వచనం చేసి సీఎంకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియచేశారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## కరెన్సీనోట్లపై అంబేద్కర్ ఫోటోముద్రించాలని ఎంపీ కి వినతి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని కోరుతూ భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందచేసి నట్లు కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డా.జేరిపోతుల పరుశరాములు తెలిపారు. శుక్రవారం ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని భువనగిరి కలెక్టరేట్‌లో కలిసి వినతిపత్రం అందించి నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించాల్సి నటువంటి బాధ్యత కేంద్ర ప్రభుత్వం ఆర్‌బీఐపై ఉందని, ఈ అంశంపై పార్లమెంట్‌లో మాట్లాడుతానని ఢిల్లీ జంతర్‌మంతర్‌లో ఈనెల 29,30,31తేదీలలో జరుగు మహాధర్నాకు హాజరవుతానని తెలిపారు. కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన జిల్లా చైర్మన్ కడారి వెంకటేశ్, గౌరవ అధ్యక్షులు బట్టు రామ చంద్రయ్య, గట్టగల్ల సంజీవ, పిడుగు ఆశీర్వాదం పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మత్స్యమహిళా సొసైటీలకు రుణసౌకర్యం కల్పించాలి

**పాలకుర్తి, జూలై 19 ప్రభాతవార్త :** పాలకుర్తి మండలకేంద్రంలో శుక్రవారం తెలంగాణ మత్స్యకారులు మత్స్యకార్మిక సంఘం టీయంఎయంకెఎస్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి సంఘం సీనియర్ నాయకులు పంపర మల్లేశం అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా తెలంగాణ మత్స్యకారులు, మత్స్యకార్మికసంఘం రాష్ట్ర కార్యదర్శి, హైదరాబాద్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సమైక్య జిల్లా చైర్మన్ కొప్పు పద్మ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 600మత్స్య మహిళా సొసైటీలు ఉన్నాయని, ప్రతీ ఒక్క సొసైటీకి రూ.20లక్షలు రుణసౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. చేపలు సమాజానికి పౌష్టికమైన ఆహారమని ఆహారాన్ని సమాజానికి అందించడంలో మత్స్య మహిళలు ఎంతో శ్రమిస్తున్నారని అన్నారు. అలాంటి మత్స్య మహిళలను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. మార్కెట్ సౌకర్యం లేక రోడ్లపైనే చేపల అమ్మకం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో జిల్లాకేంద్రాలతోపాటు ప్రతీ మండలేంద్రంలో అధునాతనమైన హోల్‌సేల్‌రిటైల్ చేపల మార్కెట్లను ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేశారు. అదేవిధంగా 50ఏళ్లు దాటిన ప్రతీ మత్స్యకారుడికి రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలని, మధ్యాహ్న భోజనం, హాస్టల్ గురుకుల పాఠశాలలో పౌష్టికాహారమైన చేపల వంటకాలను విద్యార్థులను అందించాలని ప్రభుత్వాన్నికోరారు. రాష్ట్రంలో ఉన్న మత్స్యమహిళల చైతన్యంకోసం జిల్లాల వారీగా సదస్సులు నిర్వహిస్తున్నామని మొదట తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ గ్రామం పాలకుర్తిలో ఆగస్టు 12న జనగామ జిల్లా సదస్సును నిర్వహిస్తున్నామని, ఈ సదస్సుకు మత్స్యకార్మిక మహిళలు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మత్స్యకార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రమేష్, పాలకుర్తి మాజీ ఉసర్పంచ్ తరాల చంద్రబాబు, సంఘం సీనియర్ నాయకులు చంద్రయ్య, మత్స్య మహిళా సంఘాల నాయకురాలు ఊదరి మంజుల , పిట్టల స్వరూప, పిట్టలలక్ష్మీ, నాగజ్యోతి, యాదలక్ష్మీ, చొప్పరి భిక్షపతి, కూరాకుల శ్రీనివాస్, దండుకుమార్, ప్రభాకర్, యాకయ్య, సోమన్న తదితరులు పాల్గొన్నారు.



# రైతన్నలకు ఇచ్చిన హామీని నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

*నర్సంపేట, జులై 19, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గత ఎన్నికలలో ఇచ్చిన హామి మేరకు ఏక కాలంలో రూ.2లక్షల రైతు రుణమాఫీ పథకంలో భాగంగా నర్సంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు రుణమాఫీ సంబరాలు అధ్యక్షులు బొబ్బాల రమణారెడ్డి ఆధ్వర్యంలో సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బొబ్బా రమణారెడ్డి మాట్లాడుతూ పీఏసీసెస్ నర్సంపేట సంఘం నందు 756మందికి గాను 22752980.00 రూపాయలు మాఫీ కావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు, వివిద గ్రామాల రైతులు టపాసులు కాల్చి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మెరుగు శ్రీనివాస్, దామెర రవీందర్, బైరి జనార్ధన్‌రెడ్డి, పాలాయి రాము, మోర్తాల



మోహన్‌రెడ్డి, దొంగల వెంకటమ్మ, బానోతు లక్ష్మణ్, గుజ్జుల మాధవరెడ్డి, పెసరు సాంబరాజ్యం, మిట్టగడుపుల సుప్రజ, కోమాండ్ల రాజిరెడ్డి, దగ్గురి తిరుపతి, ఖానాపురం మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, సీఈవో తడక రాజు, సిబ్బంది మధు, కిరణ్, బొద్యాలు, యామిని, సతీష్, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే, సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం....**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి నర్సంపేట సొసైటి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి స్వీట్లు పంచి నర్సంపేట సొసైటీ చైర్మన్ బొబ్బాల రమణారెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు, డిసిసిబి బ్యాంక్ మేనేజర్, వైస్ చైర్మన్ మేర్గు శ్రీనివాస్, సొసైటి డైరెక్టర్లు బైరి జనార్ధన్‌రెడ్డి, దామెర రవి, కోమాన్ల రాజిరెడ్డి, పాల్వాయి రాము, మహేశ్వరం మాజీ సర్పంచ్‌లు మాడుగుల నిరంజన్‌రెడ్డి, విడిమాలపు మధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సొసైటి సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ సెకండియర్ రెండవ సెమిస్టర్ ఫలతాలు విడుదల

*నర్సంపేట, జులై 19, ప్రభాతవార్త*



ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) నర్సంపేటలో మే, జూన్ నెలలో నిర్వహించిన డిగ్రీ రెండవ సమిస్టర్ ఫలితాలను తెలంగాణరాష్ట్ర కళాశాల విద్యా కమీషనర్ శ్రీదేవసేన ఐఏఎస్ శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.మల్లం నవీన్ కళాశాల అటానమస్ హోదా పొంది పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించినందుకు దేవసేన అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.మల్లం నవీన్ ఫలితాల వివరాలను తెలిపారు. బీఎస్సీ (ఫిజికల్ సైన్స్)లో 54 శాతం బీఎస్సీ (లైఫ్‌సైన్సెస్)లో 72 శాతం బీఏలో 43 శాతం, బీకామ్‌లో 58 శాతం విద్యార్థులు ఉతీర్ణశాతం సాధించినట్లు తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో వృద్ధురాలు మృతి

*దుగ్గొండి, జులై 19, ప్రభాతవార్త*



దుగ్గొండి మండలం పోనకల్ గ్రామానికి చెందిన అమృతబాయి(65) అనే వృద్ధురాలు విద్యుత్ షాక్‌తో మృతిచెందిన సంఘటన శుక్రవారం సాయంత్రం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. వృద్ధురాలు వ్యవసాయ పనికి వెళ్లి ఇంటికి తిరిగి రాగానే ఇంట్లోని విద్యుత్ బోర్డు దగ్గరికి వెళ్లి స్విచ్చు వేస్తుండగా విద్యుత్ షాక్ గురై మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. మృతురాలికి కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## రైతాంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

*నర్సంపేట, జులై 19, ప్రభాతవార్త*




రైతాంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర అద్యక్ష ప్రధానకార్యదర్శులు మొగిళి ప్రధాప్‌రెడ్డి బి.భాస్కర్‌లు అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం రైతులందరికి రెండు లక్షల వరకు రుణమాఫీ వర్తింప చేయాలి అలాగే రైతుల వ్యవసాయ పరికరాలు మొత్తం సబ్సిడీ ద్వారా అందించాలని ఉపాధిహామి పథకాన్ని వ్యవసాయానికి సంబంధించి కూలీలను ఉపాధి అందించే రైతాంగాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆబర్ల రాజన్న కోడి సోమన్న, ఊట్ల నాయక్, రామ్మూర్తి పొమ్మన్న కాంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య సంఘం ఆధ్వర్యంలో పరామర్శ

*చెన్నారావుపేట, జులై 19, ప్రభాతవార్త*

మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో ఏకలవ్య సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. గ్రామానికి చెందిన రాయపురం పెద్ద మల్లయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ శుక్రవారం మరణించాడు. విషయం తెలుసుకున్న ఏకలవ్య సంఘం బాధ్యులు ఆయన స్వగృహానికి చేరుకొని రాయపురం పెద్ద మల్లయ్య మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పులిశేరు జంపయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురి శ్రీను, పులిచేరు సమ్మయ్య, పులిచేరు వెంకటేష్, రాయపురం అవోక్,పల్లకొండ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం వ్యతిరేక జాతీయ సదస్సును జయప్రదం చేయాలి

*నర్సంపేట, జులై 19, ప్రభాతవార్త*

ఈ నెల 21న హైదరాబాద్‌లో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగే ఈవీఎం వ్యతిరేక జాతీయ సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిస్తూ రాష్ట్ర అద్యక్షులు ఆర్‌పిఐ బొజ్జా తారకం పార్టీ జన్ను సాంబయ్య ప్రకటన విడుదల చేశారు. ఈవీఎం వ్యతిరేక జాతీయ ఉద్యమం మరో చారిత్రక పోరాటాన్ని తలపించబోతుంది. దేశంలో ప్రధాన రాజకీయ పార్టీలు తమ గురుతర బాధ్యతలను కర్యవ్యలను విధులను పూర్తిగా మరిచి, విస్మరించిన దేశంలో ఏది ప్రధాన, ద్వితీయ, తృతీయ అంశం అన్న సోయి లేకుండా. ఏది ఎప్పుడు, ఎక్కడ, ఎందుకు ఎలా చేయాలి స్పందించాలి, ఉద్యమించాలి. మాట్లాడలో కూడా తెలియకుండా.. లాలూచీ లోపాయికారీ ఒప్పందాలు, అవగాహణలు... రహస్య చీకటి ఎజెండాలు అవకాశవాద రాజకీయాలతో..పైకి రాజ్యాంగ ప్రతులను చేతబట్టు కోవడం దండంపెట్టుకోవడంలాంటి విచిత్ర చేష్టలు, వింత విన్యాసాలతో నానాయాగీ చేయడం... లోపల మాత్రం కుమ్మక్కు, క్విడ్ ప్రోకో రాజకీయాలు చేస్తుండడం మూలంగానే, కారణంగానే అధికారంలో ఉన్న పాలక



ప్రభుత్వాలు ఇష్టా రాజ్యా ంగా నడుచుకొంటున్న వ్యవహా రిస్తున్న దారుణ దుర్మార్గ అన్యా య ఆందోళనక పరిస్థితి అన్నారు. రాభోయే రోజుల్లో ప్రతి ఎన్నికలను బ్యాలెడ్ పేపర్ ద్వారానే నిర్వహించాలని డిమాండ్‌తో ఈ నెల 21న హైదరాబాద్‌లో జరిగే జాతీయ సదస్సును జయప్రదం చేయాలని ఆర్‌పిఐ బొజ్జాతారకం పార్టీ రాష్ట్ర అద్యక్షులు జన్ను సాంబయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకేశ్వరపు రమేష్‌లు పిలుపునిచ్చారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,

## పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారి

*నర్సంపేట, జులై 19, ప్రభాతవార్త*



మండలంలోని రాజుపేట గ్రామంలో పంటల నమోదుని జిల్లా వ్యవసాయాధికారి డి.ఉష శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు వరి, పత్తి, మొక్కజొన్న పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. మెలుకువలను పాటించి పంటలను సాగు చేయాలన్నారు. వ్యవసాయ శాఖ అందించే మార్గదర్శకాల మేరకు పంటల సాగు చేపట్టి అధిక దిగుబడులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్, రైతులు పాల్గొన్నారు.

## 21న మోకుదెబ్బ మహిళా సంఘం జిల్లా మహాసభ

*నర్సంపేట, జులై 19, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణంలో ఈ నెల 21న గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ అనుబంధ మహిళా సంఘాల జిల్లా మహాసభ నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కవిత రమేష్‌గౌడ్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక సంఖ్యలో గౌడ మహిళలను పోటీ చేసేందుకు చైతన్యం చేసేందుకు ఈ మహాసభ ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. మహిళలకు విద్యా, సామాజిక, రాజకీయ రంగాలతో పాటు ఆర్థిక స్వాలంభన సాధించే దిశగా పరపతి సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. పట్టణంలోని ఎస్సార్ కళాశాలలో ఈ నెల 21న ఆదివారం మధ్యాహ్నం 1 గంటలకు జరిగే మహాసభకు అధిక సంఖ్యగో గౌడ మహిళా ఉద్యోగులు, విద్యావంతులు, మేదావులు, ప్రజాప్రతి నిధులు, గృహినులు హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఏఐఎఫ్‌డీఎస్ జాతీయ జనరల్ బాడీ సమావేశాలను జయప్రదం చేయాలి

*నర్సంపేట, జులై 19, ప్రభాతవార్త*

ఆగస్టు 1, 2వ తేదిలలో ఏఐఎఫ్‌డీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ జనరల్ బాడీ సమావేశాలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగంలో అనేక సమస్యలతో కొట్టుమిట్టులాడుతున్నాయని అన్నారు. కనీస సౌకర్యాలు లేక విద్యార్థులకు విద్య అందని ద్రాక్ష లాగా మారిందని కార్పొరేట్ విద్య వ్యవస్థను పెంచి పోషిస్తున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మాట మార్చడం సిగ్గుచేటుగా ఉందని అన్నారు. నూతన జాతీయ విద్యావిధానం రద్దు చేయాలని,, నీట్ పరీక్ష పేపర్ లీకేజీ పైన కేంద్ర ప్రభుత్వం మౌనం వీడాలని విద్యార్థులకు న్యాయం చేకూర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అద్యక్షులు గూడ సాయిరాం, నర్సంపేట డివిజన్ కార్యదర్శి మార్త నాగరాజు, రాకేష్, వంశీ, అజయ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు రుణమాఫీ దేశానికే తెలంగాణ రోల్ మోడల్

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**



భూపాలపల్లి, జూలై19, (ప్రభాతవార్త)
రైతు రుణమాఫీతో మన తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్ అని, రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసిన క్రమంలో మంజూర్‌నగర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టగా భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు ఎడ్లబండి, ట్రాక్టర్‌ను నడుపుతూ వచ్చారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి సారిగా ఏక కాలంలో రూ. 2 లక్షల రుణ మాఫీ రైతులకు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రుణ మాఫీ కార్యక్రమంను అమలు చేసిందని అన్నారు. ధనిక రాష్ట్రం అయిన తెలంగాణను టిఆర్ఎస్ ప్రభుత్వం 7 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టివేసిందని అన్నారు. కష్టకాలంలో ఉండి కూడా రేవంత్‌రెడ్డి సర్కార్ పైసా పైసా పోగేసి రైతు రుణ మాఫీ చేసిందని దీంతో రాష్ట్రంలో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాంనర్సింహారెడ్డి, జిల్లా నాయకులు రాంనేని రవీందర్, బుర్ర కోంరయ్య, దాట్ల శ్రీనివాస్, కుర్మిళ్ల శ్రీనివాస్, అంబాల శ్రీనివాస్, పిప్పాల రాజేందర్ పలువురు నాయకులు పాల్గొన్నారు.



జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## ఉచిత వైద్య శిబిరం

టేకుమట్ల, జూలై 19, (ప్రభాతవార్త)



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెలిశాల డాక్టర్ ఆశాజ్యోతి ఆధ్వర్యంలో రాఘవపూర్ గ్రామంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు డాక్టర్ ఆశాజ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా 110 మందికి పరీక్షలు చేసి, ముగ్గురికి రక్త నమూనాలు సేకరించడం జరిగిందని అన్నారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ వర్షకాలం దృష్ట్యా ప్రజలు ఇంటి పరిసరాలకు నీరు నిలువ లేకుండా చూసుకోవాలి. కాచి చల్లార్చిన నీటిని త్రాగాలి, మీ ఇంటి చుట్టు ప్రక్కల ఉన్న టైర్లలో, కూలర్లు డ్రమ్ములో నీరును నిల్వ ఉంచకుడదు. నీరును పారపోయాలి. ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్‌యూనిట్ ఆఫీసర్ అలీం, హెచ్ఈఓ జములుద్దీన్, హెచ్‌వి విజయ హెల్త్ అసిస్టెంట్ కె.వి కృష్ణారెడ్డి, ఏఎన్ఎం రాజేశ్వరి రేణుక ఆశా కార్యకర్తలు వరలక్ష్మి శ్రావణి, మానస రాజమణి, అనిత తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ బడి బాట

టేకుమట్ల, జూలై 19, (ప్రభాతవార్త)



టేకుమట్ల మండలంలోని సుబ్బక్కపల్లి గ్రామంలో అంగన్‌వాడి ఆధ్వర్యంలో అమ్మబాట అంగన్‌వాడీ బాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరోజన హాజరై పిల్లలు, తల్లులతో ర్యాలీ నిర్వహించి, మొక్కలు నాటిన్నారు. అనంతరం సూపర్‌వైజర్ సరోజ మాట్లాడుతూ రెండు సంవత్సరాల పిల్లలను అంగన్‌వాడీలో చేర్పించాలని ఇంటింటికి ప్రచారం చేయాలని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్ స్వప్న, అంగన్‌వాడి ఆయా పాఠశాల ఉపాధ్యాయులు పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

గణపురం, జూలై 19, (ప్రభాతవార్త)
గణపురం మండలంలోని వెల్తూర్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన దారకొండ శంకర్ అనూష దంపతుల కుమారుడు సూర్యతేజ (14) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి జయశంకర్ భూపాలపల్లి టీటీ సంఘం అధ్యక్షురాలు బుడిగే వసంత శంకర్ 2వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు 25 కేజీల బియ్యాన్ని అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు.

## హత్య కేసు చేదించిన భూపాలపల్లి పోలీసులు

భూపాలపల్లి రూరల్, జూలై 19, (ప్రభాతవార్త)



భూపాలపల్లి మండలం రాంపూర్ అడవి ప్రాంతంలో గత నెల లభ్యమైన గుర్తు తెలియని మృతదేహానికి సంబంధించిన కేసు భూపాలపల్లి పోలీసులు విచారించగా ఆ మృతదేహం గుగులోతు ప్రభాకర్దే అని శుక్రవారం ఒక ప్రకటనలో పోలీసులు తెలిపారు. వివరాలలోకి వెళ్తే...నిన్నటి సాయంత్రం రోజు భూపాలపల్లి సీఐ ఆదేశాలతో ఎస్సై ప్రసాద్ మరియు సిబ్బంది పై ఇన్‌క్లైన్ ఆర్చి వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా ఒక ఆటోలో అందులోని ముగ్గురు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేస్తుండగా భూపాలపల్లి పోలీసులు వారిని పట్టుకొని విచారించగా గత నెల రాంపూర్ అడవి ప్రాంతంలో హత్య చేసిన ముగ్గురు బానోతు బాలాజీ, బానోతు సిద్దు, బానోతు శీను పర్వతగిరి మండలం తురుకల సోమవారం అనే గ్రామానికి చెందిన వారని ప్రభాకర్ తన చెల్లెకు 20 గుంటల భూమి ఇచ్చే విషయంలో తల్లిదండ్రులను తీవ్రంగా ఇబ్బంది పెడుతూ కొడుతూ చంపుదామని బెదిరించాడని అతని తండ్రి అయిన నరసింహా స్వామి తన కొడుకుని చంపుటకు 50,000 ఇస్తాని ఎలాగైనా చంపమని తన బావమరిది అయి బానోతు బాలాజీకి చెప్పగా బాలాజీ ఆదోని కొడుకు సిద్దు అతని తమ్ముని కొడుకు సీన్లు పథకం ప్రకారం పెళ్లి సంబంధం చూసేది ఉందని ప్రభాకర్‌ను రాంపూర్ అడవి ప్రాంతంలోకి తీసుకువచ్చి మద్యం తాగివచ్చి చంపి పెట్రోల్ పోసి కాల్చామని నేరం ఒప్పుకున్నందున వారిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపడమైనదని భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు తెలిపారు.

## రేపటి గురుపౌర్ణమికి ముస్తాబైన సాయిబాబా దేవాలయం

**-హాజరుకానున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు**

గణపురం, జూలై 19, (ప్రభాతవార్త)



మండల కేంద్రంలోని శ్రీ గణపతి దత్తాత్రేయ సహిత షిరిడి సాయి బాబా దేవాలయం గురు పౌర్ణమి పర్వదినానికి ముస్తాబు అవుతుంది. ఈనెల 21 ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక అభిషేకాలు పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు వినయ్ తెలిపారు. గురుపౌర్ణమి సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారని అర్చకులు తెలిపారు.పూజా కార్యక్రమాల అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. గురుపౌర్ణమి మహోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా అర్చకులు వినయ్ తెలిపారు.

## మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి

భూపాలపల్లి, జూలై19, (ప్రభాతవార్త)
ఈ నెల 21న భూపాలపల్లి నియోజక వర్గ పర్యటనకు వస్తున్న తెలంగాణ రాష్ట్ర మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కోరారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 21న తెలంగాణ రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ధనసరి సీతక్క, ఎంపీ కడియం కావ్యలు నియోజక వర్గంలోని కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న ఎంపిడివో, ఎంఆర్ఓ కార్యాలయ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. అనంతరం గణపురం మండలంలోని గాంధీనగర్, మైలారం గ్రామాల శివారులోని గుట్టలలో సుమారు 50 ఎకరాల్లో ఇండస్ట్రీయల్ పార్కు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారని, తదుపరి జరిగే భారీ బహిరంగ సభలో మంత్రులు పాల్గొంటారని, అదే విధంగా భూపాలపల్లి కలెక్టరేట్‌లోని ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా స్థాయి రివ్యూ మీటింగ్‌లో పాల్గొంటారని వివరించారు. ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత : ఏఐఎస్ఎఫ్ నాయకులు

భూపాలపల్లి, జూలై19, (ప్రభాతవార్త)



భూపాలపల్లి పట్టణంలోని యూనివర్సిటీ పీజీ కళాశాలకు సొంత భవనంను ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యూనివర్సిటీ పీజీ కళాశాల ప్రారంభం అయి 10 ఏళ్ల గడుస్తున్నా నేటి వరకు సొంత భవనం లేదన్నారు. సొంత భవనం లేనందున పలు కోర్సులలో అడ్మిషన్‌లు జరగటం లేదని తక్షణమే సొంత భవనం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేరేళ్ల జోసఫ్, ఒద్దుల సాకేత్‌రెడ్డి, సాయిక్రిష్ణ, దిలీప్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## మోరంచపల్లి గ్రామంలో మెడికల్ క్యాంపు పరిశీలన

భూపాలపల్లి, జూలై19, (ప్రభాతవార్త)
భూపాలపల్లి మండలంలోని మోరంచపల్లి గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును మెడికల్ శాఖ, ఎంపిడివో అధికారులు పరిశీలించారు. గ్రామంలో నిర్వహించిన మెడికల్ క్యాంపును జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు డాక్టర్ ఉమాదేవి, ఎంపిడివో ఇక్బాల్ తదితరులు పాల్గొని పరిశీలన చేశారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## 5వ మహసభను విజయవంతం చేయండి

*మహబూబాబాద్, జులై19 ప్రభాతవార్త:*



మోటారు వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టియు) ఆద్వర్యంలో ఈనెల21న ఇల్లందు పట్టణంలో జరిగే తెలంగాణ ప్రగతిశీల ఆటో, మోటారు వర్కర్స్ ఫెడరెషన్ రాష్ట్ర 5వ మహసభను విజయవంతం చేయాలని మోటారు వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టియు) జిల్లా సహాయ కార్యదర్శి అల్లి యాకాంబరం పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఫారెస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద మోటారు వర్కర్స్ యూనియన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన 5వ మహసభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆవిష్కరించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు ఈమహసభలో రాష్ట్రంలో మోటారు రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కోంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకొని, యూనియన్‌ను నిర్మాణాత్మకంగా బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. ఈమహసభకు కార్మికులు, డ్రైవర్లు నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు కూరపాటి వేణు, చందా వెంకన్న, లింగమూర్తి, కందగట్ల వీరన్న, డ్రైవర్లు, తదితరులున్నారు.

## అక్రమంగా గంజాయిని రవాణా చేస్తున్న ఇద్దరు అరెస్ట్

### -36,075రూపాయల విలువైన గంజాయి స్వాధీనం

*మహబూబాబాద్, జులై19 ప్రభాతవార్త:*



అక్రంగా గంజాయిని రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసి సంఘటన మహబూబాబాద్ పట్టణంలో శుక్రవారం జరిగింది. మహబూబాబాద్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సిఐ పెండ్యాల దేవేందర్ వెల్లడించిన వివరాల ప్రకారం జిల్లా ఎస్పి ప ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బందితో పట్టణంలోని విఆర్‌ఎన్ గార్డెన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతూ తారసపడటంతో వారిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా వారివద్ద 1.443కె.జీల గంజాయి లభించడం జరిగిందని వీటివిలువ సుమారు 36,075 రూపాయలు ఉంటుందని పెర్కోన్నారు. వారిని విచారించగా ఒకరు కొరపుట్ జిల్లా బోడిగాడా లంతాపూర్ గ్రామానికి చెందిన బల్బద్ర ఖరాజ్ కాగా మరోకరు మహబూబాబాద్ పట్టణ హన్మంతుని గడ్డ హరిజనవాడకు చెందిన కారపాటి వాసుగా గుర్తించినట్లు తెలిపారు. వీరివద్ద నుండి గంజాయితో పాటు ఒక్క సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించడం జరిగిందని సిఐ తెలిపారు. పోలీస్‌సిబ్బంది, తదితరులున్నారు.

## వైయస్సార్ విగ్రహం వద్ద పాలాభిషేకం

*చెన్నారావుపేట, జులై 19, ప్రభాతవార్త*



మండలంలోని లింగగిరి క్రాస్ రోడ్ వైయస్సార్ విగ్రహం వద్ద కాంగ్రెస్ శ్రేణులు శుక్రవా రం పాలాబి .షేకం నిర్వహించారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్‌రెడ్డి మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తుండడంతో అభిమానులు కార్యకర్తలు రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మండలంలోని లింగగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పులి మంజుల అశోక్, మాజీ సర్పంచ్ మదారపు భాస్కర్, బొమ్మనపల్లి గణేష్, చిందం కుమార్‌ల ఆధ్వర్యంలో విగ్రహం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడారు. మాదారపు చరణ్, చంద్రయ్య, ప్రభాకర్, కుక్కల అశోక్, సాగర్, చిన్న వెంకన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో వైద్య శిబిరాలు

*చెన్నారావుపేట, జులై 19, ప్రభాతవార్త*



మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో శుక్రవారం వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు అమీనాబాద్, పాపయ్యపేట, కోనాపురం గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించి అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మందులు పంపిణి చేసినట్లు వైద్యాధికారి సరోజ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాలలో వర్షాలు పడుతున్నందున వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నదని సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు కూడా ప్రతి రోజు కాచి వడపోసిన మంచి నీళ్ళు తాగాలని సూచించారు. దోమల నివారణకు దోమతెరలు వాడాలని అన్నారు. ముఖ్యంగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భవాని, సూపర్‌వైజర్ సువార్త, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాంత్రీకరణ వరినాటు క్షేత్రప్రదర్శన

*నెక్కొండ, జులై 19, ప్రభాతవార్త*



మండలంలోని రెడ్లవాడ గ్రామంలో రైతు కప్పల బాలరాజు వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం యాంత్రీకరణ వరి నాటు క్షేత్ర ప్రదర్శన రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాల్ వివరించారు. యంత్రంలో వరినాటు కోసం కేవలం ఎకరాకు రూపాయలు ఐదువేలు ఖర్చు మాత్రమే జరుగును, నారుమడి, నారు మోయుట ఖర్చులు ఆదాగును, ఎకరాకు కేవలం 12 కిలో విత్తనం మాత్రమే సరిపోతుంది. కూలీల కొరత అధిగమించవచ్చు, 20 రోజుల వయసున్న రాను నాటుట ద్వారా పిలకల సంఖ్య అధికంగా వస్తుందన్నారు. వరి నాటు యంత్రం ద్వారా జరిగిన నాట్లు వేసిన పంటలో గాలి, వెలుతురు సాళ్లలో విశాలంగా ప్రవేశించి చీడపీడల ఉధృతి తగ్గి పంట దిగుబడులు పెంచవ్చున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ.నాగరాజు, ఏఈవో రాజీవ్‌లోచన్, గ్రామ రైతులు మాలోతు శివలాల్, మూడు శ్రీను, బండి రాజు, సభావత్ రంజిత్, లింగయ్య, గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండలో పలు కార్యాలయాలను పరిశీలించిన కలెక్టర్

*నెక్కొండ, జులై 19, ప్రభాతవార్త*



వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మండలంలోని తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్, జడ్పిహెచ్‌ఎస్ నెక్కొండ బాలిక ప్రాథమిక పాఠశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల వ్యవసాయ కార్యాలయం, నెక్కొండ మండలం అప్పలరావుపేటలో ప్రాథమిక పాఠశాల ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం, అలాగే ప్రాథమిక ఉన్నత పాఠశాల బొల్లికొండ ప్రజాపాలన కేంద్రాన్ని ఎంపిడివో కార్యాలయిన్ని తనిఖీ చేసి సమర్ధ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ ఆకస్మిక తనిఖీలలో ఎంఆర్వో రాజ్‌కుమార్, ఎస్ఐ మహేందర్ మండల అధికారులు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్దతులను అవలంభించాలి

*గార్ల, జులై19 ప్రభాతవార్త:*



ప్రతిపంటలో యాజమాన్య పద్దతులను అవలంభించి అధికదిగుబడి సాధించాలని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు రైతులకు సూచించారు. మండల పరిధి శేరిపురం గ్రామంలోని ప్రత్తిపంటను విస్థరణ అధికారి ప్రశాంత్‌తో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో సందర్శించి పలుసూచనలు చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు కలుపు సమస్య నివారణకు హిట్‌వీడ్‌మాక్స్ కలుపుమందును ఒకరాకు 500మి.లి లేదా టర్గాసూపర్400మి.లి, హిట్‌వీడ్ 250మి.లీ మిశ్రమాన్ని సరియైన తేమ ఉన్నప్పుడు పిచకారి చేయాలని సూచించారు. రసంపీల్చే పురుగులు పేనుబంక, తెల్ల,పచ్చదోమ నివారణకు థయోమిథాక్సామ్, లేదా ఎసటామిపిడ్ మందులను తొలిదశలోనే వినియోగించాలన్నారు. నేరుగా వెదజల్లిన వరిపంటలో కలుపు నివారణకు కౌన్సిల్‌యాక్టివ్ 90గ్రా.ఒకరాకు లేదా వివాయ 900గ్రా. లేదానామినిగోల్డ్100గ్రా., ఆల్‌మిక్స్8గ్రా.లుకలిపి పిచకారి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో రైతులు, తదితరులున్నారు.

## గుడుంబాను పట్టుకున్న పోలీసులు

*గార్ల, జులై19 ప్రభాతవార్త:*

అక్రమంగా కలిగి ఉన్న ప్రభుత్వ నిషేదిత గుడుంబాను పోలీసులు పట్టుకున్న సంఘటన శుక్రవారం మండలంలో జరిగింది. ఎస్సై ఎన్ జీనత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పెట్రోలింగ్‌లో భాగంగా పోలీస్ సిబ్బందితో పూమ్యతండా సమీపంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అదే తండాలో దుగ్గిరాల సరస్వతి తనింట్లో ప్రభుత్వ నిషేదిత గుడుంబా 8 లీటర్లు ఉండగా పట్టుకొని సీజ్‌చేసి కేసునమోదు చేయడం జరిగిందని పెర్కోన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మురళినాయక్

*మహబూబాబాద్, జులై19 ప్రభాతవార్త:*

మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని 34వ వార్డులో ఇటివల గుండెపోటుతో మృతిచెందిన గొంగుల వెంకటయ్య కుటుంబాన్ని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ శుక్రవారం కాంగ్రెస్‌పార్టి నాయకులతో కలిసి పరామర్శించారు. ఈసందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. కుటుంబానికి పెద్దదిక్కు కాస్త దూరం కావడం బాధాకరమైన విషయమని, అధైర్యపడకుండా ధైర్యంగా ఉండాలని మనోధైర్యం అందించి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఈకార్యక్రమంలో పట్టణ అద్యక్షులు ఘనపురం అంజయ్య, జిల్లా యూత్ సీనియర్ నాయకులు నీరుడి సురేష్‌నాయకుడు, పలు వార్డుల కౌన్సిలర్లు, వివిధ విభాగాల నాయకులు, తదితురులు ఆయన వెంటున్నారు.



## బదిలీపై వెళ్తున్న ఎచ్ఎంకు సన్మానం

ఇనుగుర్తి, జూలై 19, ప్రభాతవార్త



మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఎంపిపిఎస్ ఎచ్ఎంగా స్రవంతి విదులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న క్రమంలో శుక్రవారం గ్రామప్రజలు,విద్యార్ధులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ....గత 12 సంవత్సరాలుగా పాఠశాల ఎచ్ఎంగా విద్యార్థులతో మమేకమై పాఠశాల అభివృద్ధితోపాటు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు బంగారు బాటలు వేశారన్నారు. కాగ బదిలీపై వెళ్తున్న ఎచ్ఎం స్రవంతిని చూసి పలువురు విద్యార్థులు కంటతడిపెట్టుకున్నారు.కాగ పాఠశాలకు నూతనంగా విచ్చేసిన చైతన్యను సన్మానించారు.ఈ కార్యక్రమంలో కిరణ్, సరిత, స్రవంతి, స్వప్న, స్వర్ణలత,యాకన్న,శైలజ,సరస్వతి,కళావతి వివో అద్యక్షురాలు మల్లీశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాధవశాత్తు బైక్ దగ్ధం

ఇనుగుర్తి, జూలై 19, ప్రభాతవార్త





ప్రమాధవశాత్తు బైక్ దగ్ధమైన సంఘటన మండలంలోని కోమటిపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. బాదితుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మండలంలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన ఉమ్మగాని వెంకన్న పని నిమిత్తం బజాజ్ ఎజ్‌డి బైక్‌పై కేసముద్రం మండలం వెళ్తుండగా జామ్లతండ సమీపంలో 132 కెవి టవర్ కరంట్‌లైన్ వద్ద ఫోన్ వచ్చిన క్రమంలో ఫోన్ ఎత్తగానే బైక్‌లో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపారు.తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాడు.

## అశావర్కర్లకు కనీస వేతనం అందచేయాలి

దంతాలపల్లి, జూలై 19,ప్రభాతవార్త



అశావర్కర్లను కార్మీకులుగా గుర్తించి,కనీస వేతనం అందచేయాలని కోరుతూ డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విఫ్ డాక్టర్ రామచందర్‌నాయక్‌ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అశాల సంఘం ఆద్వరంలో కలిసి వినతిపత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్రప్రభుత్వం ఎఫ్ఎచ్ఎం స్కీం బడ్జెట్ పెంచాలని,ప్రవేటీకరణ చేయకూడదని,అశాలకు నష్టం కలిగించే పరీక్షలను కేంద్రప్రభుత్వం వెంటనే రద్దు చేయాలన్నారు.రూ.26వేల కనీస వేతనంతోపాటు పిఎఫ్,ఈఎస్ఐ వంటి చట్టబద్దత సౌకర్యాలు కల్పించాలని,ప్రతి నెల పెన్షన్ సౌకర్యం రూ.10వేలు కల్పించాలని దేశవ్యాప్తంగా అశాలతోపాటు స్కీం వర్కర్లకు కమీషన్ ఏర్పాటు చేయాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందచేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అశావర్కర్లు జ్యోతి, సైదమ్మ, స్వప్న, నిర్మల, శ్రీలత, స్వర్ణలత, రేణుక,శారధ,శిరిష,స్వప్న,అనసూయ,కవిత తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో యువకుడు మృతి

నర్సింహులపేట,జూలై 19, ప్రభాతవార్త

మండలంలోని లోక్యాతండాలో కుటుంబ కలహాలతో యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే..... మండలంలోని లోక్యతండా శివారు పాండ్యాతండాకు చెందిన గుగులోతు సుదర్శన్ (34) కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తిచెంది మద్యానికి బానిసై ఇంట్లో ఎవ్వరులేని సమయంలో సీలింగ్ ప్యాన్‌కు చీరతో ఉరివేసుకుని మృతి చెందినట్లు తెలిపారు.మృతునికి ఇద్దరు కుమార్తెలున్నారు.తల్లి కోమటి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నిషేదిత మత్తుపదార్థాలు అమ్మితే కఠినచర్యలు తప్పవు

రఘునాథపల్లి, జూలై 19 ప్రభాతవార్త :



నిషేదిత మత్తుపదార్థాలు అమ్మితే కఠినచర్యలు తప్పవని ఎస్ఐ దూదిమెట్ల నరేష్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంతపాటు వివిధ గ్రామాల్లో ఉన్న కిరాణషాపులు, పాన్‌షాపులను పరిశీలించారు. ఎవరికైనా గ్రామీణ ప్రాంతాల్లో కానీ పట్టణ ప్రాంతాల్లో కానీ గంజాయి, గుట్కా మత్తుపదార్థాలు అమ్మితే కఠినచర్యలు తీసుకుంటామని, ఎవరైనా అక్రమ వ్యాపారం నిర్వహించినా పోలీసులకు తెలియచేయాలని సూచించారు. కార్యక్రమంలో యుగంధర్, పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

బచ్చన్నపేట, జూలై 19 ప్రభాతవార్త :



మండలకేంద్రంలో గాంధీ విగ్రహం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి శుక్రవారం ఆర్ఎంపీలు క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి వర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆర్ఎంపీలకు గుర్తింపు, సర్టిపికెట్‌లు ఇవ్వాలని అధికారులకు ఆదేశాలుఇచ్చిన సందర్భంగా పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మంతెన రమేష్, ఏఎం కృష్ణ, గాలికృష్ణ, ఉమాకాంతం, జనార్దన్, చక్రపాణి, లక్ష్మీనారాయణ, కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటా

బచ్చన్నపేట, జూలై 19 ప్రభాతవార్త :

కాంగ్రెస్‌పార్టీ ప్రతీ కార్యకర్తకు అండగా నిలుస్తానని కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు జంగిటి విద్యానాథ్ అన్నారు. శుక్రవారం పడమటిఏశ్వాపూర్ గ్రామంలో మరణించిన నిమ్మ రాజిరెడ్డి భౌతికకాయాన్ని విద్యానాథ్ సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు చల్ల సంతోష్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అరగొండ పరుశరాములు, సీనియర్ నాయకులు నిమ్మ సంజీవరెడ్డి, నిమ్మ బాల్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు నిమ్మ శ్రవణ్‌కుమార్‌రెడ్డి, శిర్ర కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## ఎస్‌బిఐ బ్యాంక్‌లో 676మందికి రుణమాఫీ : మేనేజర్ శ్రీనివాస్

నెల్లికుదురు, జూలై 18, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ)లో మండలంలోని వివిద గ్రామాలకు చెందిన రైతు వినియోగదారులు 676మందికి రుణమాఫి పొందినట్లు స్థానిక ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ ఎల్ శ్రీనివాస్ తెలిపారు.శుక్రవారం విలేరులతో మాట్లాడుతూ....ప్రభుత్వం ఇటీవల రూ.1లక్ష వరకు బ్యాంక్‌లో రుణం పొంది ఉన్న రైతులకు రుణమాఫీ చేసిన క్రమంలో రూ.1లక్ష వరకు బ్యాంక్‌లో రుణం పొంది ఉన్న 676మంది రైతులకు రూ.4కోట్ల 50లక్షలు మాఫీఅవకాశం కల్పించినందున మాఫీ పొందిన రైతులకు తిరిగి రుణం పొందే సౌకర్యం కల్పిస్తున్నామని,ఇప్పటికే రుణమాఫీ పొందిన రైతులు బ్యాంక్‌కు వస్తున్నందున రైతులకు చెల్లింపులు చేస్తున్నట్లు తెలిపారు.

## రుణమాఫీ అంతా ఓ మాయ : బిఆర్ఎస్‌వి

నెల్లికుదురు, జూలై 19, ప్రభాతవార్త

ఇటీవల కాంగ్రేస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ అనేది ఓ మాయలాంటిదని బిఆర్ఎస్‌వి మండల నాయకులు తూళ్ళ వివేక్ ఆరోపించారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ....రుణమాఫీ చేస్తున్నా మని ప్రభుత్వం చేస్తున్నంతా అడావుడి క్షేత్రస్థాయిలో జరుగడం లేదన్నారు. రూ.1లక్ష,లక్షలోపు రుణాలు ఉన్న రైతులు అనేక మంది పేర్లు మాఫీ జాబితాలో లేకపోవడం దారుణమన్నారు.ఇప్పటికైన ప్రభుత్వం కండ్లు తెరిచి అందరికి రుణమాఫీ వచ్చే విదంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## ఉత్తమ ఫలితాల సాధనకు కృషిచేయాలి

నెల్లికుదురు,జూలై 19, ప్రభాతవార్త



10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఉపాద్యాయులు కృషిచేయాలని డిఈఓ రామారావు సూచించారు. శుక్రవారం మండలంలోని అలేరు ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.పాఠశాలలో నిర్వహిస్తున్న వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోవు 10వ తరగతి వార్షిక పరీక్షల్లో పాఠశాలను నుండి ఉత్తమ ఫలితాలు సాధించేందుగాను ఇప్పటినుండే ఉపాద్యాయులు ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటుచేసుకుని ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎచ్ఎం రాందాస్,పాఠశాల అద్యాకులు తదితరులు పాల్గొన్నారు.

## నిషేదిత మత్తుపదార్థాలు పట్టివేత

తరిగొప్పుల, జూలై 19 ప్రభాతవార్త :

తరిగొప్పుల మండలకేంద్రంలో పోలీసులు శుక్రవారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా విశ్వసనీయ సమాచారం ప్రకారం బస్టాండ్ ఆవరణలో గల హనుమాన్ పాన్‌షాపు నిర్వహిస్తున్న వాచ్యతండా గ్రామానికిచెందిన బానోతు అనిల్(24) వద్ద ప్రభుత్వ నిషేధిత రూ.2200 విలువగల గుట్కాప్యాకెట్లు పట్టుబడినట్లు ఎస్ఐ అయ్యల శ్వేత తెలిపారు. నిషేదిత గుట్కా ప్యాకెట్లు సీజ్‌చేసి నిందితునిపై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



# నమ్మిన యజమానినే మోసం చేసిన ఘరానా దొంగ అరెస్టు

## భారీగా బంగారం స్వాధీనం

*వరంగల్ క్రైమ్, జులై 19, ప్రభాతవార్త :*

బంగారం కరిగించే షాపులో నమ్మకం అనే ముసుగులో పనిచేస్తూ అదును చూసి భారీ మొత్తంలో బంగారాన్ని చోరీ చేసి నమ్మిన యజమానినే మోసం చేసిన ఘరానా దొంగను సిపిఎస్ మరియు మట్వాడా పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేశారు. పోలీసులకు పట్టుబడిన ఈ దొంగ నుండి పోలీసులు సుమారు 52 లక్షల విలువగల 700 గ్రాముల బంగారు బిస్కెట్లతో పాటు ఒక సెల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘరానా దొంగ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో వివరాలను వెల్లడిస్తూ మహారాష్ట్ర సాంగ్లీ జిల్లా, సాల్సింగే తాలూకా, భాగ్యనగర్ ప్రాంతానికి చెందిన 30 సంవత్సరాల సురేష్ లక్ష్మన్



బాద్ ఒంటరిగా జీవిస్తూ బంగారం వ్యాపారం నిర్వహిస్తుండేవాడు. ఈవ్యాపారం ద్వారా వచ్చే ఆదాయంతో నిందితుడు త్రాగుడు, సట్టా, మట్కా లాంటి జూదాలకు బానిసగా మారి అప్పుల పాలయ్యాడు కొద్ది రోజులు ఉపాధి కోసం ప్రయత్నించగా ఉపాధి దొరకపోవడంతో స్వంతంగా పిజ్జా వ్యాపారాన్ని కొద్ది రోజులు నిర్వహించి జల్సాల కారణంగా నిందితుడు మరోమారు ఈ వ్యాపారంలో నష్టపోయాడు. తాను చేసిన అప్పులు తీర్చాలంటే ఏదైనా బంగారం దుకాణంలో కొద్ది రోజులు నమ్మకంగా పనిచేసి అదును చూసి షాపులోని పెద్దమొత్తంలో చోరీ చేసి దానిని అమ్మగా వచ్చే డబ్బుతో అప్పులు తీర్చి జల్సాలు చేయాలని నిందితుడు ముందుగానే నిర్ణయించుకున్నాడు. ఇందులో భాగంగా తనకు పరిచయస్తుడి ద్వారా వరంగల్ నగరంలోని విశ్వకర్మ వీధిలో బంగారం కరిగించే బట్టి వ్యాపారాన్ని నిర్వహిస్తున్న సంజయ్ వద్ద నిందితుడు గత మే నెల 24వ తేదీన పనిలో చేరాడు. కొద్ది రోజులు నిందితుడు ఎంతో నమ్మకంతో పనిచేస్తూ దుకాణం యజమాని పూర్తి నమ్మకస్తుడిగా మారడంతో బట్టి దుకాణం యజమాని సంజయ్‌కి నిందితుడిపై నమ్మకం ఉంచి షాపు సంబంధించిన తాళాలే అందజేసి బయటికి వేళ్ళేవాడు. ఈ క్రమంలో నిందితుడు పనిచేస్తున్న దుకాణంలో కరిగించేందుకు పెద్ద మొత్తంలో బంగారం షాపులోకి రావడంతో నిందితుడు షాపుల ఉన్న బంగారాన్ని చోరీ చేసేందుకు సిద్ధపడ్డాడు. నిందితుడు అదును చూసి గత నెల జూన్ 14వ తేదీన షాపు యజమాని సంజయ్ పనిపై బయటికి వెళ్ళడంతో నిందితుడు షాపులోని సిసి కెమెరాలను ఆపివేసి దుకాణంలో ఉన్న ఎనిమిది వందల గ్రాముల బంగారాన్ని చోరీ చేసి అక్కడి నుండి పారిపోయినాడు. జరిగిన దొంగతనంపై షాపు యజమాని ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసారు. సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా అదనపు డిసిపి రవి ఆధ్వర్యంలో సిసిఎస్, మట్వాడా ఇన్స్‌పెక్టర్లతో ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా పోలీసుల వద్ద వున్న టెక్నాలజీ వినియోగించుకొని పోలీసులు నిందితుడి కదలికలపై నిఘా కొనసాగించారు. ఈ నిఘాలో భాగంగా నిందితుడు చోరీ సొత్తును అమ్మేందుకు జులై 18న గురువారం సికింద్రాబాద్ నుండి విజయవాడకు రైలులో ప్రయాణిస్తున్నట్లుగా నమ్మకమైన సమాచారం పోలీసులకు రావడంతో గురువారం సాయంత్రం 6.30 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్‌లో నిఘాపెట్టిన పోలీసులకు నిందితుడు ప్లాట్‌ఫారంపై మంచినీటి బాటిల్ కొనుగోలు చేస్తుండగా పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా చోరి సొత్తును గుర్తించిన పోలీసులు నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి విచారించగా చోరీ అనంతరం నిందితుడు తన స్వగ్రామానికి వెళ్లి మూడు రోజుల అనంతరం తన వద్ద వున్న ముద్ద బంగారాన్ని అమ్మేందుకు కష్టమవుతుందని పూనేలోని నస్రాపూర్‌లో బంగారాన్ని కరిగించే బట్టి వ్యాపారం నిర్వహిస్తున్న తన మిత్రుడైన సూరజ్‌తానాజీ యాదవ్ అలియాస్ పింటు వద్ద చోరీ సొత్తు బంగారాన్ని కరిగించి వంద గ్రాముల చొప్పున ఎనిమిది బిస్కెట్లుగా మార్చి అందులో వందగ్రాముల బంగారాన్ని సూరజ్ తానాజీ యాదవ్ అలియాస్ పింటుకి అమ్మినాడు. మిగిలిన 700 గ్రాముల బంగారాన్ని నిందితుడు నాగ్‌పూర్, అమరావతి, ముంబాయి, పూణే హైదరాబాద్ ప్రాంతాల్లో అమ్మేందకు యత్నించగా బంగారం అమ్ముడుపోక పోవడంతో నిందితుడు బంగారాన్ని విజయవాడలో అమ్మేందుకు రైలులో ప్రయాణిస్తున్న సమయంలో పోలీసులకు చిక్కాడు. అలాగే నిందితుడు తన స్నేహితుడికి అమ్మిన వంద గ్రాముల బంగారాన్ని త్వరలో స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని సకాలంలో పట్టుకొని భారీ మొత్తంలో బంగారాన్ని స్వాధీనం చేసుకోవడం ప్రతిభ కనబరిచిన సెంట్రల్ డిసిపి షేక్ సలీమా, అదనపు డిసిపి రవి, సిసిఆర్‌బి ఏసిపి డేవిడ్ రాజు, వరంగల్ ఏసిపి నందిరాంనాయక్, సిపిఎస్ మాట్వాడ్ ఇన్స్‌పెక్టర్లు అబ్బయ్య, గోపి. ఏఏఓ సల్మాన్ పాషా, మట్వాడా క్రైమ్ ఎస్.ఐ. విఠల్, ఏఎస్ఐ శివకుమార్, హెడ్ కానిస్టేబుళ్ళు నజీంపాషా, అహ్మద్, జంపయ్య, కానిస్టేబుళ్ళు మధుకర్, చంద్రశేఖర్, ఐటీ కోర్ సిబ్బంది ప్రవీణ్, నగేష్‌లను పోలీస్ కమీషనర్ అభినందించారు.

# హన్మకొండ మెటర్నటీ హాస్పిటల్లో గందరగోళం

### హన్మకొండ మెటర్నటీ హాస్పిటల్లో గందరగోళం

### నా కళ్లముందే నా కొడుకుని మాయం చేశారనిఓతండ్రి ఆవేదన

### తమకు మగశిశువు పుడితే చనిపోయిన ఆడ శిశువుని ఇచ్చారని ఆరోపణ

*వరంగల్ క్రైమ్, జులై 19, ప్రభాతవార్త:*

శుక్రవారం హన్మకొండ మెటర్నటీ హాస్పిటల్‌లో గందరగోళం నెలకొంది. తనకు పండంటి మగశిశువు జన్మిస్తే చనిపోయిన ఆడ శిశువును ఇస్తున్నారని ఓ తండ్రి ఆందోళన చేశారు. తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. తమకు పెళ్లయిన ఏడు సంవత్సరాల తర్వాత తమకు మగపిల్లాడు పుడితే మాకు అన్యాయం చేశారని కుటుంబ సభ్యులు బోరున విలపించారు. వివరాలకు వెళితే జనగామన జిల్లా చిలుపూరు మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన సాంబరాజు అనూష దంపతులకు ఏడళ్ల క్రితమే వివాహం జరిగింది. ఏడేళ్ల తర్వాత అనూష గర్భం దాల్చగా గురువారం రాత్రి హన్మకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆసపత్రిలో అడ్మిట్ చేశామని డెలివరీ చేసిన తర్వాత చనిపోయిన




ఆడ శిశువును మా చెతిలో పెట్టారని తండ్రి సాంబరాజు బోరున విలపించాడు. డెలవరీ అయ్యే వరకు తల్లి బిడ్డ క్షేమంగానే ఉందని నాకు చెప్పారని తీరా డెలివరి తర్వాత చలనం లేని ఆడ శిశువును మా చేతిలో పెట్టారని ఈ విషయంలో ఎలాంటి విచారణ చేపట్టిన సిద్దమేనని తెలిపారు. ఈ విషయమై ప్రభుత్వ ప్రసూతి సూపరిండెంట్ విజయలక్ష్మి వివరణ ఇచ్చారు. తమ వద్ద ఎలాంటి పొరపాటు జరగలేదని పాప చనిపోయిన విషయం తల్లి అనూషకు ముందే చెప్పామని వెల్లడించారు. సంఘటన విషయంలో ఎలాంటి విచారణకైనా సిద్దమని ఆమె చెప్పారు. సంఘటన వివరాలు తెలుసుకున్న హన్మకొండ పోలీసులు ఆసుపత్రికి వచ్చి కుటుంబ సభ్యులకు నచ్చచెప్పడంతో ఆందోళన విరమించారు

# నేరాలు-దారుణాలు

## గుడుంబా దాడుల్లో బెల్లం పానకం ధ్వంసం

*గూడూరు, జూలై 19, ప్రభాతవార్త*



మండలంలోని చిన్నఎల్లాపురం, కారంపొడితండాలలో శుక్రవారం గూడూరు పోలీసులు గుడుంబా దాడులు నిర్వహించారు. అనుమానాస్పద గృహాలలో సోదాలు నిర్వహించి గుడుంబా కాచేందుకు సిద్ధం చేసి ఉంచిన బెల్లం పానకం, తయారు చేసి అమ్మకానికి సిద్ధంగా ఉంచిన గుడుంబాను గుర్తించారు. బెల్లం పానకం ధ్వంసం చేసి గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. ఈ రెండు ప్రాంతాల్లో నిర్వహించిన గుడుంబా దాడుల్లో 600 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నగేష్ తెలిపారు. ఇందుకు భాధ్యులైన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర

*గణపురం, జూలై 19, ప్రభాతవార్త*



మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం విద్యుత్ షాక్‌తో రెడ్డి రాజిరెడ్డి మరణించగా వారి కుటుంబ సభ్యులను భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాజిరెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటేమియా, కర్కపల్లి మాజీ సర్పంచ్ ఓద్దుల అశోక్ రెడ్డి విజయ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా చూసుకోవాలి

### -గొర్ల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేష్ యాదవ్

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*

మండల కేంద్రంలో గొర్ల కాపల సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల పట్ల గొర్లకాపర్లు, రైతుల అప్రమత్తంగా ఉండాలని జిల్లా నాయకులు వెంకటేష్ యాదవ్ అన్నారు. గొర్లకు సంబంధించిన వ్యాధులను నివారించేందుకు ప్రభుత్వ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్ల కాపర్ల నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అధికారులు ఇస్తున్న నోటీసులను తక్షణమే నిలుపుదల చేయండి

### హనుమకొండ కలెక్టర్‌ను కోరిన సిపిఎం ప్రతినిధి బృందం



హనుమకొండ ఎడ్యుకేషన్, జూలై 19, ప్రభాతవార్త :

చెరువులు కుంటలలో పేదలు మధ్యతరగతి ప్రజలు వేసిన ఇండ్లను కూల్చివేయాలని హైకోర్టు డైరెక్షన్ పేరుతో మున్సిపాలిటీ అధికారులు ఇస్తున్న నోటీసులను తక్షణమే నిలుపుదల చేయాలని ఆ భూములలో గత 30 సంవత్సరాల నుండి ఇండ్లు వేసుకొని నివాసం ఉంటున్న పేదలకు భూమి బదలాయించి పట్టాలు ఇవ్వాలని సిపిఎం ప్రతినిధి బృందం హనుమకొండ కలెక్టర్‌ను కోరారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలిసి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సిపిఎం ప్రతినిధి బృందం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు అందజేశారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి మాట్లాడుతూ.. హనుమకొండ నగరంలో ఉన్న బంధం చెరువు, గోపాలపురం చెరువు, కోట చెరువు, భద్రకాళి చెరువులను ఆక్రమించారనే పేరుతో పేదలు నివసిస్తున్న నాగేంద్రనగర్, ప్రగతినగర్, వీవర్స్ కాలనీ మరియు ఇతర కాలనీలలో హైకోర్టు ఆదేశాల పేరుతో మున్సిపల్ అధికారులు పేద మధ్యతరగతి ప్రజలకు గత 30 సంవత్సరాలుగా నివాసముంటున్న వీరు మునిసిపాలిటీ నుండి ఇంటి నెంబర్ వచ్చాయి. వాటర్, ఇంటి పన్నులు చెల్లిస్తున్నారు. కరెంటు బిల్లులు కడుతున్నారు. అక్కడే అన్ని రకాల ప్రభుత్వ గుర్తింపులు ఉన్నాయి. అయినా కూడా నోటీసులు ఇచ్చి కూలుస్తామని చెప్పడం చాలా ఆందోళనకు ప్రజలు గురి అవుతున్నారని వారు తెలిపారు. దీంతో ఆయా ప్రాంతాలలోని ప్రజలు భయాభ్రాంతులకు, అభద్రతకు గురౌతున్నారు. ఇట్టి ఇండ్లు కూలిస్తే వీరికి ఎలాంటి ఆధారం లేకుండా రోడ్డున పడే పరిస్థితి ఉంటుంది. ఇదే బంధం చెరువు పరిధిలో ఇప్పటికే అనేక ప్రభుత్వ కార్యాలయాలకు, వివిధ వర్గాలకు పిఏఫ్, డిఆర్డిఓ, కాజీపేట, తాసిల్దార్ కార్యాలయం, మూగ చెవిటి, ఫోరెన్సిక్ ల్యాబ్, ఎక్స్ సర్వీస్ అధికారులకు విలేఖరులకు, కుల సంఘాలకు ప్రభుత్వమే స్థలాలు కేటాయించారనీ ఆయన తెలిపారు. కావున గత 30 సం॥రాల నుండి పేద, మధ్యతరగతి ప్రజలు వేసుకున్న ఇండ్లకు రక్షణ కల్పించి ఆ భూమిని బదిలాయించి పట్టాలు ఇవ్వాలని ఆయన కలెక్టర్ గారిని కోరారు. సిపిఎం ప్రతినిధి బృందం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నారంపల్లి వాసుదేవ రెడ్డి, జి.ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



మహాదేవపూర్(కాటారం), జూలై 19, ప్రభాతవార్త

వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం మహాదేవపూర్ మండలంలోని బొమ్మాపూర్ శివారు కోతకు గురైన మందిరం చెరువు కట్ట, బొమ్మాపూర్ యస్.సి కాలనీలోని దూదేకుల ఒర్రె, ప్రాథమిక పాఠశాల, గ్రామపంచాయతీ భవనం, పెద్దంపేట వాగు వరద ఉధృతిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. బొమ్మాపూర్ శివారు మందిరం చెరువు వర్షం కారణంగా నిండి మత్తడి పోస్తుందని, చెరువు కట్ట కోతకు గురయ్యే అవకాశం ఉందని గ్రామస్తులు తెలుపగా వెంటనే చెరువు కట్టకు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి పటిష్టం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బొమ్మాపూర్ ఎస్సి కాలని వద్ద గల దూదేకుల ఒర్రె కల్వర్టుకు పరిశీలించి ఆర్ అండ్ బి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఒర్రె కాలవ లోని చెత్తా చెదారం, పిచ్చి మొక్కలు తొలగించి నీరు వెళ్ళే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అక్కడే ఉన్న ప్రాథమిక పాఠశాలను, గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించి నాలుగవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం అంబటిపల్లి శివారులోని పెద్దంపేట వాగు బ్రిడ్జిని, వాగు వరద ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదవుతుందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెరువులు, కుంటలపై నిరంతర నిఘా ఉంచాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామ స్థాయిలో ప్రతి విషయం పై అప్రమత్తతతో వ్యవహరిస్తూ ఏదైనా సమస్య ఉంటే సమాచారం అందించాలని తెలిపారు. ప్రజలు పొంగి పొర్లే వాగులు, రహదారుల్లో ప్రయాణాలు నియంత్రణ చేయాలని సూచించారు. రానున్న 4 రోజులు జిల్లాకు భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో చెరువులు కోతకు గురవకుండా పరిరక్షణ చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. చెరువు పరిశీలించాలని లోతట్టు ప్రాంతాల ప్రజల రక్షణ చర్యలు పర్యవేక్షణ చేయాలని అన్నారు. ముంపు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ముంపు తగ్గేవరకు అధికారులు అత్యంత జాగ్రత్తగా ఉంటూ పరిస్థితులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్ళు, వంగిపోయిన విద్యుత్ స్తంభాలు, వంగిన చెట్లు పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రతీ అధికారి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. శుక్రవారం జిల్లాలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆరు మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులతో తెలంగాణ పంచాయతీరాజ్ యాక్ట్ 2018పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ అధికారి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడమే సమావేశ ముఖ్య ఉద్దేశమని, ఇందుకు అధికారులు ప్రజలతో మమేకం కావాలని తెలిపారు. ఈసందర్భంగా ప్రతీ బుధవారం పంచాయతీ కార్యదర్శులు అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి ఆహార సరుకుల నాణ్యత ప్రమాణాలు, చిన్నారుల వయసు తగ్గ ఎత్తు, బరువు, పరిశుభ్రత, అటెండెన్స్ రిజిస్టర్‌లను పరిశీలించాలన్నారు. అలాగే ప్రతీ గురువారం ప్రత్యేక అధికారులతో పంచాయతీ కార్యదర్శులు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకంపై విద్యార్థులకు అందించే మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్న విధానాన్ని, పరిశుభ్రత, సరుకుల నాణ్యత, తదితర వాటిని తనిఖీ చేయాలని, పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి భోజనం చేయాలన్నారు. విద్యార్థులు ప్రతీరోజు బడికి రావాలని పాఠశాలకు హాజరుకాకపోతే తల్లిదండ్రులతో మాట్లాడి బడికి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ మంగళవారం గ్రామపంచాయతీలలో డ్రైడే నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చరనయలు తీసుకోవాలని, ప్రతీ ఇంటికి వెళ్లి నీటి నిల్వలు లేకుండా దోమల నివారణకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతీ శుక్రవారం గ్రామపంచాయతీలలో మొక్కల సంరక్షణకు వాటరింగ్ డే కార్యక్రమం నిర్వహించాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. గ్రామపంచాయతీలలో వీధి కుక్క కాట్లపై అవగాహన కు విస్తృత ప్రచారం కార్యక్రమాలు చేపట్టి అవగాహన కల్పించాలన్నారు. ఈసందర్భంగా అవగాహన పోస్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. చెత్తాచెదారం లేకుండా తగిన జాగ్రత్తలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శిక్షణ సమావేశంలో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, మండల ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు పాల్గొన్నారు.



## ప్రజాపాలన సేవాకేంద్రాన్ని

# ప్రారంభించిన కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ప్రభుత్వ పథకాలకు అర్హులైన లబ్ధిదారులు చేసుకునే దరఖాస్తులలో లోపాలను సవరించేందుకు ప్రజాపాలన సేవాకేంద్రం ఎంతగానో ఉపయోగ పడు తుందని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రంను కలెక్టర్ ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలకు అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునే ప్రక్రియలో పొరపాట్లను సరి చేసేందుకు ఈ ప్రజాపాలన సేవా కేంద్రం ఉపయోగ పడు తుందన్నారు. జిల్లాకేంద్రంలో ఎంపీడీవో కార్యాల యంలోను, మున్సిపాలిటీ కార్యా లయంలో ఏర్పాటుచేశామని, ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించా లని ఉద్దేశంతో కలెక్టరేట్‌లో కూడా ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, ప్రజలు వినియోగించు కోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రవీందర్, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఈడీఎం గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాల్లో పర్యటించిన అడిషనల్ కలెక్టర్

వాజేడు, జూలై 19, ప్రభాతవార్త:



మండలంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ములుగు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజా శుక్రవారం పర్య టించారు. ఈ సంద ర్భంగా వరద ఉధృతి వల్ల ముంపు ప్రభావితమయ్యే మండల పరిధి లోని టేకులగూడెం, గుమ్మడిదొడ్డి, వాజేడు నాగారం, పూసూరు, బొమ్మ నపల్లి గ్రామాల్లో పర్యటించి వరదల నేపథ్యంలో శానిటేషన్, అత్యవసర వైద్య సేవలు, రిహాబిలిటేషన్ సెంటర్‌లు నిర్వహణ, రిస్క్యూకిట్స్ లభ్యత, సాగింగ్, దోమల నివారణపై చర్యలు తీసుకోవాలని, మలేరియా కేసులపై ప్రత్యేక దృష్టి సారించి గర్భిణీ స్త్రీలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని మండల స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ శ్రీజా రికార్డులను పరిశీలించి ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ వివరాలను తెలుసుకున్నారు. మంజూరైన మాతా శిశు సంరక్షణ కేంద్ర భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని మెడికల్ ఆఫీసర్‌ను ఆదేశించి స్థల పరిశీలన చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ కార్య క్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సర్దార్ సింగ్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడివో విజయ, ఎంపివో శ్రీకాంత్ నాయుడు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ కుమార స్వామి, తదితరులున్నారు.

## తెలంగాణ చత్తిస్‌ఘడ్ సరిహద్దులో ఎదురుకాల్పులు

మొదటి పేజి తరువాయి

బీజాపూర్ జిల్లా ఎల్మిడి పోలీస్ స్టేషన్ పరిధిలోని సీమలదొడ్డి గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో శుక్రవారం ఉదయం 7గంటల ప్రాంతంలో ఉరవసారి గుట్ట సమీపంలో దాదాపు 20 మంది నిషేధిత సిపిఐ తీవ్ర వాదులు ఆలివ్ గ్రీన్ యూనిఫారం తుపాకులను ధరించి పోలీస్ వారిపై కాల్పులు జరపడం జరిగింది. పోలీసులను చంపాలనే ఉద్దేశ్యంతో విచక్షణ రహితంగా కాల్పులు జరుపుతూనే ఉండగా కాల్పులు ఆపాలని ఆయుధాలు వదిలి లొంగిపోవాలని విజ్ఞప్తి చేసినప్పటికి సిపిఐ మావోయిస్టులు కాల్పులు జరుగుతుండగా ఆత్మరక్షణ కోసం పోలీస్ పార్టీ కూడా ఎదురు కాల్పులు జరపడం జరిగిందని తెలిపారు. ఈ ఎదురుకాల్పులు 15 నిమిషాలకుపైగా కొనసాగాయి. అవతలి వైపు నుండి కాల్పులు ఆగిపోగా ఆ ప్రాంతాన్ని తనిఖీ చేయగా ఒక తుపాకి గాయాలతో చనిపోయిన మావోయిస్టు క్యాడర్‌ను కనుగొనగా సంఘటన స్థలం నుండి ఒక 9ఎంఎం కార్బైన్ తుపాకి, తూటాలు,మందుగుండు సామాగ్రి, డిటోనేటర్, సిపిఐ మావోయిస్టు సాహిత్యం, కిట్ బ్యాగులు ఇతర రోజువారి వినియోగ వస్తువులు లభ్యమైనాయి. ఈ సంఘటన బీజాపూర్ జిల్లా ఎల్మిడి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగినందున ఆ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి కేసు నమోదు చేశారు.

# రైతు కుటుంబాలకు కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అండా

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

సంగెం, జూలై 19, (ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర రైతు కుటుంబాలకు కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అండగా ఉంటుందని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు హామీల్లో భాగంగా రెండు లక్షల రుణమాఫీని ఈ నెల 18న రెండు లక్షల రుణాన్ని అమలుపరిచి ముందుగా లక్షలోపు ఉన్న రైతుల అకౌంట్లో వేసిన సందర్భంగా శుక్రవారం సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ముందుగా వంజరపల్లి గ్రామం నుంచి ప్రారంభించిన ఎమ్మెల్యే మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం గావించి గజమాలతో ఘనంగా సత్కరించిన అనంతరం మండల పరిధిలోని పల్లారిగూడ పోచమ్మతండా, బాలాజీతండా, మొండ్రాయి, నార్లవాయి, నల్లబెల్లి, ఎల్గూరురంగంపేట, ఎల్గూరి స్టేషన్ తిమ్మాపురం, కాట్రపల్లి, కాపులకనపర్తి గ్రామపంచాయతీల వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. దీనిలో భాగంగా కాపుల కనపర్తి రైతు సేవా సహకార సొసైటిని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రుణ లావాదేవీలపై రైతులకు అందుతున్న సేవా కార్యక్రమాలపై క్షుణ్ణంగా అడిగి తెలుసుకొని సొసైటి అభివృద్ధి పథంలో నడిపించాలని బ్యాంకు అధికారులకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ 2022 మే 6న వరంగల్‌లో జరిగిన సమావేశంలో డిక్లరేషన్ ద్వారా కాంగ్రెస్ పార్టీ జాతీయ మాజీ అధ్యక్షులు



రాహుల్‌గాంధీ రైతులకు రెండులక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన హామీని సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేసి తెలంగాణ రాష్ట్ర రైతు కుటుంబాలకు అండగా నిలిచాడని ఈ రుణమాఫీలో ప్రతి రైతు కుటుంబం ఒక పండుగ లాగా ఆనందంగా ఉన్నారని ఆయన అన్నారు. ప్రతి రైతు కుటుంబానికి రుణవిముక్తి కల్పించాలన్నదే కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ లక్ష్యమని ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘతన దేశ చరిత్రలోనే ప్రపంచ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్రం నిలిచిపోతుందని ఆయన కితాబిచ్చారు. మాట ఇస్తే తప్పని కుటుంబం గాంధీ కుటుంబమని తల్లి సోనియాగాంధీ కొడుకు రాహుల్‌గాంధీ నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అందులో రైతు కుటుంబాలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని వారి కష్టాల్లో పాలుపంచుకుంటూ వారికి ఏ ఆపద వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ మాట ఇస్తే అది శిలాశాసనమని ఇది పిట్టల దొర మాటల పాలన కాదని కాంగ్రెస్ పాలన అంటే జాతీయ ప్రజాపాలన అని తెలంగాణ రాష్ట్ర ప్రజలు దీనిని అవగాహన చేసుకోవాలని ఆయన హితువు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజలకు కొండంత భరోసా అంటూ వ్యవసాయ రంగ అభివృద్ధికి మించిన ప్రాధాన్యత కాంగ్రెస్ ప్రభుత్వానికి మరొకటి లేదని వ్యవసాయ రంగాన్ని ఉజ్వలంగా దిద్దాలన్నదే ప్రభుత్వ సంకల్పమని రైతన్నలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆయన తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందని ఒక్క దొరవారి కుటుంబమే తెలంగాణ రాష్ట్రాన్ని కూనిచేసి ఖాళీ ఖజానాను మిగిల్చిందని దీంతో రాష్ట్రం దివాలాతీసే స్థితికి రాష్ట్రం దిగజారిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీ చేస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాలు విసిరిన హరీష్‌రావు నీకు దమ్ముంటే రాజీనామా చేసి మాట నిలబెట్టుకో లేకుంటే అసెంబ్లీ ముందు ఉన్న గాంధీ విగ్రహం వద్ద ముక్కు నేలకు రాసి రైతులకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఏడు నెలల్లో ప్రజా ప్రభుత్వం, ప్రజా సంక్షేమానికి ఇప్పటి వరకు 30వేల కోట్లు ఖర్చుపెట్టిందని రైతు రుణమాఫీతో 31వేల కోట్లు ఖర్చు చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకొని ప్రభుత్వానికి అండగా నిలువాలని ఎవరు ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వం పది సంవత్సరాలు ప్రజారంజక పాలన అందించడం ఖాయమని ఆయన ఖరాకండిగా చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, మాజీ ఎంపిపి కందకట్ల కళావతి, నాయకులు జనగామ్ నరేష్, మెట్టుపల్లి రమేష్, అచ్చ నాగరాజు, గుమ్మడి హరిబాబు, నల్లతీగల రవి, మునుకుంట్ల కోటి, కే.నరహరి, జగన్నధచారి, సోమిడి అంజన్‌రావు, గుగులోతు వీరమ్మ, గూడ సంపత్‌రెడ్డి, మడత కేశవులు, వెంకటేశ్వర్లు, ఆగపాటి రాజ్‌కుమార్ ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## ఏకకాల రుణమాఫీ కాంగ్రెస్‌కే సాధ్యం

**-14వ వార్డు కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతిగౌడ్**

పరకాల, జూలై 19, (ప్రభాతవార్త



రైతులు ఆత్మగౌరవంతో తలెత్తుకొని బతకాలనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం ఒకేసారి రెండు లక్షల రునమాఫీ అమలు చేస్తున్నదని పరకాల మున్సిపల్ 14వ వార్డు కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతిగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రం చేయని విధంగా కనీవిని ఎరుగని రీతిలో ఒకే విడతలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. 2022 మే 6న వరంగల్ రైతు డిక్లరేషన్‌లో రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ఎన్నికల్లో అందరి సంక్షేమం దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ సమగ్ర మ్యానిఫెస్టో రూపొందించి వ్యవసాయానికి ప్రాధాన్యతనిచ్చారన్నారు. ఇందిరగాంధీ హయం నుంచి కాంగ్రెస్ రైతులకు ప్రాధాన్యత ఇస్తుందని, రైతు సంక్షేమం ఏకకాల రుణమాఫీ కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. గతంలో యూపీ వైఎస్సార్ హయాంలో కూడా రైతు రుణమాఫీ చేశారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీపై చారిత్రిక నిర్ణయం తీసుకున్నారన్నారు. ఏకకాలంలో రుణమాఫీ అనేది కేవలం కాంగ్రెస్‌కే సాధ్యమన్నారు. గతంలో యూపీఏ వైఎస్సార్ హయంలో కూడా రైతు రుణమాఫీ చేశారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీపై చారిత్రిక నిర్ణయం తీసుకున్నారన్నారు. ఏకకాలంలో రుణమాఫీ అనేది కేవలం కాంగ్రెస్‌కే సాధ్యమన్నారు. గత ప్రభుత్వం రైతుల ఆత్మహత్యలు చేసుకున్నా పట్టించుకోలేదన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ధనిక రాష్ట్రంలో రుణమాఫీని ఏడాదికి 25వేల చొప్పున నాలుగు విగడలుగా లక్ష రూపాయలు మాత్రమే అమలు చేసిందన్నారు. 2018లో మరోసారి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఐదేండ్లు అధికారంలో ఉన్నప్పటికీ రునమాఫీ అమలు చేయలేదన్నారు. ధనిక రాష్ట్రాన్ని బీఆర్ఎస్ చేతిలో పెట్టినప్పటికి రుణమాఫీ అమలు చేయడంలో ఫైల్యం చెందిన గత పాలకులు కాంగ్రెస్ అమలు చేస్తున్న రుణమాఫీపై అవాక్కులు చెవాక్కులు పేల్చడం, అబాండాలు మోపే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. ప్రతి రైతును రుణ వుముక్తి చేసి రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతు ఆత్మగౌరవాన్ని నిలబెట్టడానికి రైతుకు 2లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. బీఆర్ఎస్, బిజెపి పార్టీల అబద్ధపు ప్రచారాలు మానుకోవాలని హెచ్చరించారు. మాట ఇచ్చిన ప్రకారం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రుణమాఫీ చేసిందని అన్నారు.

## ప్రజాపాలన సేవా కేంద్రం ఆకస్మిక తనిఖీ

**విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు**

**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**

పోచమ్మ మైదాన్, జూలై 19, (ప్రభాతవార్త

వరంగల్ మహానగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన సేవా కేంద్రాలను జిడబ్ల్యుఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి దరఖాస్తుల నమోదు, సవరణను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆన్‌లైన్‌లో అభయ హస్తం, ఆరు గ్యారంటీల దరఖాస్తుల వివరాలు నమోదు చేసే విధానాన్ని పరిశీలించారు. దాదాపు 30 నిమిషాల ఆపరేటర్ వద్ద నిలబడి ప్రతి అంశాన్ని అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తు అందజేసే క్రమంలో యాజమాని ఆధార్ కార్డు, రేషన్ కార్డు నకలు పత్రాలతో పాటు జతచేసి విద్యుత్, గ్యాస్ తదితర ఆరు గ్యారంటీలు, ఎడిట్ ఆప్షన్, రేషన్ కార్డు లే ని వారు ఆధార్ జిరాక్స్ పత్రాలు ఎందుకు అప్‌లోడ్ కాలేదో ఆపరేటర్‌ను అడిగి తెలుసుకున్నారు. వచ్చిన ఆర్జీదారులతో కూడా నేరుగా మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలనలో వచ్చిన ఆర్జీలలో ఆన్‌లైన్‌లో అర్హులుగా ఉన్న వారిని నుంచి అందించిన అన్ని రకాల దరఖాస్తులను స్వీకరించాలని అధికారులకు సూచించారు. అంతేకాకుండా ప్రజలు వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తుల వినతులు త్వరితగతిన పరిష్కరించాలని, విధుల పట్ల అంకిత భావంతో పని చేయాలని అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.

## పంచాయతీ కార్మికుల న్యాయమైన కోరికలను పరిష్కరించాలి

పర్వతగిరి, జూలై 19, (ప్రభాతవార్త

పర్వతగిరి మండలంలోని 33 గ్రామపంచాయతీల సిబ్బంది తమ న్యాయమైన కోరికలు నెరవేర్చాలని మండల కేంద్రంలో భిక్షాటనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల గ్రామ పంచాయతీ సిబ్బంది మండల కమిటీ అధ్యక్షులు నకిరకంటి రామచందర్ మాట్లాడుతూ జీవో 51ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఇంటింటా భిక్షాటన కార్యక్రమాన్ని చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అదేవిధంగా సిబ్బందిని పర్మినెంట్ చేసి 26వేల జీతం చెల్లించాలని పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలను కూడా అందేవిధంగా చూడాలని తమ న్యాయమైన కోరికలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వద్దె కుమార్, ఈదుల వెంకన్న, చీదురు రజిని బాబు, సురేష్, మహేందర్, నరుకుడు వెంకటయ్య, సోమయ్య, పద్మ, శ్రీకాంత్, పి.మహేందర్, చంద్రకళ, గజ్జల మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మఆదర్శ కమిటీ పనులు పూర్తిచేయాలి

పర్వతగిరి, జూలై 19, (ప్రభాతవార్త



అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను సంపూర్ణంగా పూర్తి చేయాలని అడిషనల్ జిల్లా కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. శుక్రవారం మండలంలోని ఏనుగల్లు గ్రామ పంచాయతీలో రైస్ మిల్లు, హైస్కూల్ పల్లె ప్రకీతి వనంను సందర్శించారు. హైస్కూల్ అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను పరిశీలించి మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శంకర్‌నాయక్, ఎంఎన్‌వో లింగారెడ్డి, ఏపీవో సుశీల్‌కుమార్, ఏపీఎం కృష్ణమూర్తి, ఈసీ రాజు, సీసీ సుధాకర్, పంచాయతీ కార్యదర్శులు యాకుబ్‌పాషా, రాజు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ సంధ్య పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో రైతులను దగా చేస్తున్న కాంగ్రెస్

పరకాల, జూలై 19, (ప్రభాతవార్త

రైతు భరోసా ఇవ్వలేక ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో రైతులను కాంగ్రెస్ పార్టీ దగా చేస్తుందని పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా ఇవ్వలేక ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో రైతులకు ఈ కాంగ్రెస్ పార్టీ దగా చేస్తున్నదన్నారు. ఎన్నికల సమయంలో హామి ఇచ్చినప్పుడు గుర్తుకు రాలేదా ప్రజాభిప్రాయ సేకరణ అని ప్రశ్నించారు. డిసెంబర్ 12 తర్వాత అధికారంలోకి వచ్చాక రేవంత్‌రెడ్డి బిఆర్ఎస్ పదివేల రూపాయలే ఇచ్చారు. మేము రూ.15వేలు ఇస్తాం అన్న మాట నిజం కాదా అన్నారు. రాష్ట్రంలో 71వేలు రైతు కుటుంబాలు ఉన్నాయని అందులో గత ప్రభుత్వం 69 వేల రైతు కుటుంబాలకు రైతుబంధు ఇచ్చిన సంగతి మీకు గుర్తుకు లేదా అని ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులు 92 శాతం భూమి కలిగి ఉన్నారన్నారు. ఆరు శాతం మంది పది ఎకరాల నుంచి 30 ఎకరాల భూస్వాములు ఉన్నారన్న సంగతి అందరికీ తెలిసిన విషయమేనని 100 ఎకరాల పైన ఉన్నవాళ్లు జమీందారులు, జాగీర్దారులు రెండు శాతం ఉన్నారన్నారు. 8 శాతం ఉన్న ధనికుల కోసం 92 శాతం ఉన్న పేద రైతుల పొట్ట కొట్టడం న్యాయమా అని ప్రశ్నించారు. ఇక ఈ కాలయాపనలు కట్టిపెట్టి వెంటనే రైతులకు పెంచిన రైతు భరోసా ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలు కాంగ్రెస్ కార్యకర్తలే రైతులయ్యారని వాళ్ల అభిప్రాయాన్ని రైతుల అభిప్రాయంగా సబ్ కమిటీ స్వీకరించిందని అన్నారు. రాష్ట్రంలో ఎంత మందిరైతులు ఉన్నారు. రాష్ట్రంలో సాగు భూమి ఎంత ఉందని ప్రశ్నించారు. అలాగే ఏడు నెలలు ఏ మార్పి చేసిన రుణమాఫీతో రైతులు కంటతడి పెడుతున్నారని మండిపడ్డారు. జూన్‌లో వేయాల్సిన రైతు బరోసా, జులై వచ్చినా రైతుల ఖాతాల్లో జమ కాలేదని చెప్పారు. కౌలు రైతులకు ఇస్తానన్న రూ.15వేలు, రైతు కూలీలకు రూ. 12వేల హామీ కూడా ఇంకా అమలు కాలేదన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ట్రెంగ సంఘం అధ్యక్షులు

ఐనవోలు,(ప్రభాతవార్త

తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ ఇటీవల జరిగిన ఎన్నికల్లో నూతన కార్యవర్గం నియమితులైన సందర్భంగా ట్రెంగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి,హన్మకొండ జిల్లా అధ్యక్షులు మరుపట్ల మల్లయ్యలతో పాటు సభ్యులు హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రమేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు గొర్రె ఐలయ్య,బి.రమేష్,జి.సాంబరాజు,పి.రమేష్ తదితరులు ఉన్నారు.